THE ANDHRA PATRIKA ,MADRAS.
ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథ మాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

31-8-83

దోపిడి దారు... ఆంధ్ర, సీడెడ్, నైజాం లలో
స్త్రీ సాహసము
విజయవంతముగా ప్రదర్శింపబడుచున్నది

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 184 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శనివారం 6-10-1951 వెల 1 అణా, హాలీ 0-1-2.

ఆంధ్రరాష్ట్రాన్ని అఖిలభారతసమస్య చేయడానికి భావేనిశ్చయం

సర్వోదయ లక్ష్యాల సిద్ధికి భాషా రాష్ట్రాలు అవసరమని విశ్వాసం

స్వామీ సీతారాం దూతగా వెళ్లిన నేతి చలపతిగారి వివరణ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, అక్టోబరు 5: ఆంధ్రరాష్ట్ర సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కాకపోతే, ఆచార్య వినోబాభావే దానిని యావద్భారత సమస్య చేస్తారని, నేతి చలపతి రావుగారు వెల్లడించారు. స్వామి సీతారాం పనుపున ఆచార్య వినోబాభావేవద్దకు ప్రత్యేక దూతలుగా వెళ్ళి వచ్చిన యిద్దరిలో నేతి చలపతిగారొకరు.

వినోబాభావేతో తమ సంప్రదింపులనైనం గురించి నేతి చలపతిరావు, సుబ్బారావుగారలు ఇవాళ తుపత్రికా ప్రకటన చేశారు.

"ఆంధ్రరాష్ట్ర సాధనకై స్వామి సీతారాంతోపాటు, ఆచార్య వినోబాభావేగూడా, సెప్టెంబర్ 18 న ఉన్నవాలా గ్రామంలో ప్రాయోపవేశం చేయటకు నిశ్చయించుకొన్నారు. కాని మిత్రుల ప్రోద్బలంవల్ల తమ నిశ్చయాన్ని మార్చుకొన్నారు. తాము ప్రాయోపవేశం చేయదలచినట్లు, ఆచార్య వినోబాభావే, ప్రధాన మంత్రి నెహ్రూకు పబ్లిక్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్‌కు తెలియపర్చారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి అవసరమగు చర్యలు తీసుకొంటున్నామని ప్రధానమంత్రి నెహ్రూగారు హామీయివ్వడంతో, 19 వ తేదీ రాత్రి ఆచార్య వినోబాభావే, ప్రాయోపవేశం విరమించవలసిందిగా స్వామి సీతారాంకు విజ్ఞప్తి పంపారు."

అక్టోబరు 3 వ తేదీలోగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడకపోతే ఆ తేదీనుంచి మళ్ళీ స్వామీజీ, ఆయన అనుచరులు ప్రాయోపవేశం ప్రారంభించ వలచారన్న వార్తలు విని ఆచార్య వినోబాభావే చాలా ఆందోళనపడి వారిని వారిని విచారించారు. అవార్తలు నిజంకావని, తన (వినోబాభావే) సలహా మీదనే స్వామీజీ ముందు కార్యక్రమానికి ఉపక్రమిస్తారని తెలుసుకొన్నతరువాతనే వినోబాభావే కన్నవళ్ళంతి కలిగింది. ఆంధ్రరాష్ట్ర సమస్య, భాషారాష్ట్రాల సమస్య రెండూ ఒకటే సమస్య అని, యీ భాషారాష్ట్రాల సమస్య పరిష్కారమైతేనే జాతీయ ప్రియతమమైన సర్వోదయ ఆదర్శాలకు విజయం సమకూరుతుందని వినోబాభావే అన్నారు. ఉత్తర హిందూస్థాన్‌లో ప్రజలు ఆచార్య వినోబాభావేను ఎంతటి గౌరవప్రపత్తులతో చూస్తారో సర్వోదయ రంగంలో స్వామి సీతారాంను కూడా వారు అంతటి గౌరవప్రపత్తులతో చూస్తున్నారని వీరు చెప్పారు.

వినోబాభావే కార్యదర్శి దాదా ధర్మాధికారి, తన సహాధ్యాయి ఆశయసాధ్యతకు వినోబాభావే కోరుకొనే దానాన్ని ప్రార్థిస్తున్నారని చెప్పినట్లు, వీరు ఉభయులు తమ ప్రకటనలో తెలియజేశారు.

సంగీత కచ్చేరీలపై వినోదపు పన్ను

తొలగించమని రాష్ట్రప్రభుత్వానికి ప్రముఖ గాయకుల విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబరు 5: సంగీత కచ్చేరీలపై వినోదపుపన్ను రద్దు చేయమని కోరుతూ విద్వాంసులు ఆరియకుడి రామానుజ అయ్యంగారు, మహారాజపురం విశ్వనాథఅయ్యరు, పెన్నుసుడి శ్రీనివాస అయ్యరు, వెంపటి చిన్నసుబ్బయ్య భాగవతారు, పాలఘాట్ మణిఅయ్యరు, రాజమాణిక్యం పిళ్లై, పాలక్కాడు వెంకట్రామయ్యరు, జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం, మధురై మణి అయ్యరు, అలత్తూరు బ్రదర్సులు, డి. కె. పట్టమ్మాళ్, ఎం. ఎస్. సుబ్బలక్ష్మిగార్లు ప్రభుత్వానికి దిగువ విజ్ఞప్తిని అందచేశారు.

"మహారాజులు, జమీందారులు సంపదైశ్వర్యాలతో తులతూగుతున్న రోజులలోనే మన దేశీయ కళలు, అందునా ముఖ్యంగా సంగీత కళలు గొప్ప ఆదరణను పొందినవి. ఆ మహారాజులలో యింతమంది ప్రతి ఒక్కరూ తమ తమ ఆస్థానాలలో సంగీత విద్వాంసులను పోషించేవారు. ఆనుపూర్వాలు, జమీందారులు లగిపోవటంతో సంగీతకళకు రాజపోషణ కూడా తీరిపోయింది.

"అదృష్టవశాన సామాన్య మానవుని జీవితానికి విలువలు పెరుగటం, తత్ఫలితంగా ఆతనికి సంగీతంలో అభిమానం పెరుగటమూ జరగటమూ మరియు తన అన్ని పెద్ద పట్టణాలలోను సంగీత సభలు వెలిశాయి.

కానీ యీ సభలు ఎన్నడూ ఆర్థికంగా దిట్టమైనవి కాలేకపోయాయి. స్థానిక గాన ప్రియులు, గానకళా విమర్శకుల కృషిమూలంగానే అవి వెలిసేవి; అట్టి కృషి లోపించినప్పుడు సమసేవి. దివాన్ బహదూర్ కొమ్మిశెట్టి సూర్యనారాయణమూర్తిగారి చే నిర్వహించబడి, 40 ఏండ్లు నడచిన కాకినాడ భరస్వతీ గానసభ, యీరోజున ఏస్థితికి దిగజారిందీ తలుచుకొంటే బాధపుట్టుతుంది. విశాఖపట్టణం, పెద్దాపురం, తణుకూరు, రాజమండ్రి, విజయవాడ, మొదలైన అనేక పట్టణాలలో కనబడిన సభలన్నీ కాలగర్భంలో కలసిపోయాయి. లలిత కళ అన్నిటిలోకి లలితమైన సంగీతకళకు యీనాటి దేవ బాధారాలైన సంగీతసభలు కదలాడి పోతున్నాయి. ఒక్క ప్రభుత్వమే చేయగల ఆర్థిక సహాయం వాటికి యీ తరుణంలో అత్యావశ్యకం. ఈ సభలకు వచ్చే కొద్దిపాటి ఆదాయంలోనుండి, పన్నులు భరింపమనేది మాత్రం వీటికి తలకు మించిన విషయమైనది.

పై పందర్భాలన్నిటి పురస్కరించుకొని అన్ని సంగీత కచ్చేరీలు, నాట్య ప్రదర్శనాలు, హరికథా కాలక్షేపాలపై వినోదం పన్ను విధింపు తొలగించమని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాము."

ఆచార్య భావేకు నెహ్రూ ఆహ్వానం

న్యూఢిల్లీ, అక్టోబరు 5: వందవర్షప్రణాళికను గురించి, దానికి సంబంధించిన యితర విషయాలనుగురించి చర్చించడానికిగాను వీలైనప్పుడొకసారి ఢిల్లీకి వచ్చి పోవలసిందిగా ప్రధాని నెహ్రూ ఆచార్య వినోబాభావేగారిని ఆహ్వానించారు.

పార్లమెంటులో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకమైన సమాధానమిస్తూ ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి ప్రొఫెసరు త్యాగానంద మిశ్రాగారు యీసంగతి యీవాళ వెల్లడించారు.

అనలు, ప్లానింగు కమిషన్‌వారు బావేగారిని ఆహ్వానించలేదనీ, కాని అందులో కొందరు సభ్యులు ఈ విషయమై ఆయనతోకూడా ఒకసారి సంప్రతిస్తే బాగుంటుందనే అభిప్రాయం వెలిబుచ్చారనీ మిశ్రాగారన్నారు.

వినోబాభావేగారు ఢిల్లీకి ఎప్పుడు వచ్చేదీ యింకా తెలియలేదు. ఆయన కాలినడక యాత్రకూ, ఈ ఆహ్వానానికీ సంబంధం లేదు.

రాష్ట్రంవచ్చినాపట్నంవదలివెళ్లని ఆంధ్రులే అభ్యర్థులుగా ఎంచాలి

చెన్నపట్టణంనుంచి కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నికపై సంజీవరెడ్డిగారి ప్రకటన

మద్రాసు, అక్టోబరు 5: "మహాబలిపురంలో కూర్చొని మా అభ్యర్థులు జాబితా కొంత మేం చదువుచు పూర్తిచేసేశాం. అభ్యర్థుల యోగ్యతార్హతలన్నీ పరిశీలించి, పనిపోతలన్నీ జరిపివాము. ఇంక ఫలానావారినిప్రాసి పెయ్యడమే తరువాయి. ఆపని ఈ రాత్రి ముగించి పరైతే రేపురాత్రే టపాలో డిల్లీ పంపిస్తాము. మేము ఎన్నుకొన్న అభ్యర్థుల పేర్లను ఆయా నియోజకవర్గంలో దరఖాస్తు పెట్టినవారందరికీ తెలియచెప్తాము. పరైతే పత్రికలలో ప్రకటిస్తాము", అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్ర పత్రిక ప్రతినిధితో చెప్పారు.

నగరంలో ఆంధ్ర అభ్యర్థులకు అసలు అవకాశం తమిళులు ఇద్దరపక్షుకొందులనుగూర్చి అడిగిన ప్రశ్నలకు వారు ఇల్లాచెప్పారు.

"తమిళ కాంగ్రెసుపార్లమెంటరీబోర్డు, రాష్ట్రపార్లమెంటరీబోర్డు సమావేశం జరిపి ప్రతిభ సమపరించి నిర్ణయం చేస్తాము. ప్రతిభ అనగా అభ్యర్థియొక్క యోగ్యతార్హతలు, దేశసేవ, గెలుపు అవకాశాలు ఓటర్లలో అతనికి ఉంటే మలుపబడి, మద్రాసులో అతనికి ఉన్న నివాసబలం—అన్నీ యోచనచేస్తాము. క్రిందటి ఎన్నికలకు కూడా పరకు గూడా ఆంధ్రులే నగరంలో కాసవసభ్యులుగా వచ్చారు. తెలుగువారికి నగరం స్థానాలు ఇవ్వాలని ఎక్కడా సంప్రదాయం లేదు. ప్రతిభ సమపరించే వచ్చే స్థానాలు వస్తున్నాయి. తమిళులు కాంగ్రెసు పక్షపాతగా స్వతంత్రంగా తమిళ అభ్యర్థులను పెట్టాలనీ, తెనుగువారు తెనుగువాళ్లుగా స్వతంత్రులని పెట్టాలనీ తమిళ కాంగ్రెసు అధ్యక్షులు అంటున్నారన్న వార్త కొద్దిగలవా రెవ్వరూ అంతే అనిచేశంగా కూర్చాడరు. నేను గానీ, ఆయన గానీ మా ఇష్టం ప్రకారం వర్తించడానికి వీయంతులం గాము. పరిస్థితుల మైన ఒప్పందానికి రావడానికి యత్నించేస్తాము. ఒప్పందం కుదరకలదని నాకు ఆశవుంది. ఒప్పందం కుదరకపోతే పైన పార్లమెంటరీబోర్డు ఉండనే ఉన్నది. ఆరవ వారు బలంగల ఆరవ వారిని పెడ్తామంటే మేమూ, ఇంతో బలంగల ఆరవవారిని ఆంధ్రుల పక్షాన పెడ్తామన్నవచ్చు. ఇట్టిమాటలవల్ల ప్రయోజనంలేదు. మద్రాసుపై ఆంధ్రులు హక్కు వదులుకున్నారన్న సంగతి ఈపాటి అభ్యర్థుల నిర్ణయం చెయ్యడంలో ఒక అంశంగా గమనించవలసి ఉంటుంది. అదీగాక ఏడాదిలో ఆంధ్రరాష్ట్రం కాకతప్పదు. ఆంధ్రరాష్ట్రం వస్తే మద్రాసు వదలకుండా మద్రాసులో ఉండే ఆంధ్రులే అభ్యర్థులుగా పెట్టవలసి ఉంటుంది. ఇపుడు పత్రికాలకు కాంగ్రెసు గాదు ఉన్నారు. ఆంధ్రరాష్ట్రం వచ్చినా రాకపోయినా ఆయన మద్రాసులోనే వుంటారు. ఆర్. ఆర్. దళవాయి ఉన్నారు. తమిళ కాంగ్రెసులో ఉన్నా అతన్ని ఆంధ్రుడు కాదనలేం గదా. అందువల్ల నుంచి పెద్దలుచూసి యోగ్యతార్హతలు చూసి నగరంలో అభ్యర్థులను పెడతాం."

జిల్లాకాంగ్రెస్సులో పెడతారా అనగా కుదుర్చుకోట, పరైనచోట పెడతాం. తూ. గోదావరి నుంచి దుర్గాబాయమ్మగారు ఉన్నది. అల్లాగే కృష్ణాజిల్లాలోను ఉన్నారు. లేనిచోట ఆడవాళ్లను సృష్టించలేము గదా!"

ప్రకాశం, రంగాగారలపై పోటీ పెడతారా అని అడగ్గా సంజీవరెడ్డిగారు జాడు యెక్కడనుంచి పోటీ చేస్తారో మాకు తెలియదు. మేము మటుకు ప్రతినియోజకవర్గానికీ అభ్యర్థిని నిలుపుతున్నాము" అని సంజీవరెడ్డిగారు చెప్పారు.

తమ నిర్ణయంలో అభ్యర్థుల సామర్థ్యం, దేశసేవ, ప్రజల్లో పలుకుబడి అంతా గమనించే చేస్తామన్నారు. ఎన్నికలసంఘం మళ్ళీ ఈ పాయంత్రం మరొక రహస్య ప్రదేశానికి వెడుతున్నదని చెబుతున్నారు.

రాజ్యాంగ సవరణ

చట్టసమ్మతమైనదేనని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, అక్టోబరు 5: భారతరాజ్యాంగ సవరణ చట్టసమ్మతమైనదేనని నేడు సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

బీహారు, మధ్యప్రదేశ్, యు. పి. రాష్ట్రాలలోని అనేకమంది జమీందారులు పెట్టిన పిటిషన్లను విచారించి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఏకగ్రీవంగా ఈ తీర్పు ఇచ్చారు.

రాష్ట్రాధికారోత్పత్తి పథకాలు: కేంద్రసహాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 4: 1951-52 లో రాష్ట్రప్రభుత్వాల అధికారోత్పత్తి పథకాలకోసం ఇప్పటికే 2,14,71,000 సబ్సిడీగానూ, 80,55,000 సబ్సిడీగానూ కేంద్రప్రభుత్వం ఇచ్చినదని ఆర్థికమంత్రి దేశముఖ్ నేడు పార్లమెంటులో చెప్పుడించారు.

తమిళ, కర్ణాటక రాష్ట్రాలలో స్వామీజీ పర్యటన?

విజయవాడ, అక్టోబరు 5: భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణానికి సంబంధించిన సర్వోదయ సిద్ధాంతప్రచారానికి అవసరమైతే, తమిళ, కర్ణాటక రాష్ట్రాలలో పర్యటిస్తానని, స్వామి సీతారాం యిరువు హిందీ ప్రచారకసంఘం ముద్రణాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు.

రాష్ట్రసాధకసంఘ కార్యవర్గం

విజయవాడ అక్టోబరు 4: ఆంధ్రరాష్ట్ర సాధక సంఘ కార్యవర్గసమావేశం యీ 7 వ తేదీన గుంటూరులో ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు గారియింట్లో జరుగుతుందని కార్యదర్శి తెలుపుతున్నారు.

నూనెసమస్యపై బ్రిటిష్ తీర్మానపునః పరిశీలన

మంత్రివర్గసమావేశం: సాయుధ దళాధిపతులు హాజరు

లండన్, అక్టోబరు 4: బ్రిటిష్ మంత్రివర్గం ఈ రోజున డౌనింగ్ వీధిలో సమావేశమై, పర్షియాతో ఏర్పడిన నూనె రగాదా విషయంలో భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పునః పరిశీలించునట్లు తెలుస్తున్నది. ఆ తీర్మానంలో కొన్ని సవరణలు చేయడంపై బ్రిటిష్ మంత్రులు చర్చించారని ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు తెలుపుతున్నారు. నిన్న అబడాన్‌లోని బ్రిటిష్ పనివారు ఉపసంహరింపబడిన కారణంగా మండలిలో ప్రతిపాదించిన తీర్మానాన్ని మార్పు చేయవలసిన అగత్యం కలిగింది. పైగా దానిని సవరణచేసి, నూనె రగాదా పరిష్కారానికి దోహదమిచ్చే ప్రతిపాదనలు చేయమని అమెరికా ఒత్తిడి చేస్తున్నది. నేటి సమావేశంలో బ్రిటిష్ సాయుధ బలాల అధిపతులుకూడా హాజరైనారు.

అమెరికా ప్రభుత్వవిధాన వివరణ

అక్లహోమా, అక్టోబరు 4: మధ్యప్రాచ్యంలో నూనె ఒడంబడికల విషయంలో ఏర్పడిన తగాదాలను రాయబారాల ద్వారానైనా, మధ్యవర్తి నిర్ణయంద్వారా పరిష్కరించుకోవాలని అమెరికా విదేశాంగశాఖ అసిస్టెంట్ మంత్రి జార్జిమెక్‌గీ నిన్న ఉద్బోధించారు.

నిన్న ఇక్కడజరిగిన ప్రముఖ నూనె నిపుణుల సమావేశంలో ప్రసంగిస్తూ, మధ్యప్రాచ్యంలోని నూనె తగాదాలలో అమెరికా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఆయన వివరించారు. ఆయన ఇలాచెప్పారు:

"అమెరికా విధానానికి ప్రాతిపదికగాఉన్న ప్రధాన మైన సూత్రాలు ఇవి: (1) మధ్యప్రాచ్యం క్షీరత్వం నెలకొల్పేనిమిత్తం మధ్యప్రాచ్య రాజ్యాలకు, నూనె సంస్థలకు మధ్య స్నేహ సామరస్యాలు పెంపొందించడము (2) ఉభయపక్షాలకు లాభాలలో సరిసమం లభించేటట్లు చేయడము (3) అనూయ కలుగకుండా చేయడానికి అన్ని మధ్యప్రాచ్య రాజ్యాలతో ఒకే రకమైన పరస్పరాలపై ఒడంబడికలు జరుపుకొనేటట్లు చేయడము (4) ఒడంబడికలను తుచతప్పకుండా పాటించి, తగాదాలను రాయబారాలద్వారానైనా, మధ్యవర్తి నిర్ణయం ద్వారానైనా పరిష్కరించుకునేటట్లు చేయడము (5) మధ్యప్రాచ్య రాజ్యాలలో ప్రజల అభివృద్ధికి నూనె సంస్థలు సాధ్యమైనంత ఎక్కువగా తోడ్పడేటట్లు చేయడము."

పర్షియా ప్రధాని డాక్టర్ మొసాదిక్ ఆశాభావం

టెహరాన్, అక్టోబరు 4: "పర్షియా వాదం న్యాయ సమ్మతమైనదని ఆగ్రా మండలి గుర్తిస్తుందని ఆశిస్తున్నట్లు ప్రధాని డాక్టర్ మహమ్మద్ మొసాదిక్ నేడు పార్లమెంటులో చెప్పారు.

మండలిలో పర్షియా అవలంబించబోయే వైఖరిని వివరిస్తూ ఆయన ఇలా చెప్పారు: "తగాదాయథారం సఫలమయ్యేటట్లు చేయమని పార్లమెంటు సభ్యులు భగవంతుని ప్రార్థించాలి. ఉపప్రధాని డాక్టర్ హుస్సేన్ ఫాతెమీ, నూనె సంఘసభ్యులలో ఇరువురు, మరి ఇరువురు సెనేట్ సభ్యులు కూడా తనతో న్యూయార్కుకు రానున్నారని ఆయన ప్రకటించారు. విదేశాంగ మంత్రి కాషార్ కాజెమీ ఆయన స్థానంలో తాత్కాలికంగా ప్రధానిగా వ్యవహరిస్తారు. డాక్టర్ మొసాదిక్ ప్రభృతులు ఆదివారం కాకు విమానంలో ఇక్కడి నుండి న్యూయార్కుకు బయలు దేరుతున్నారు.

అబడాన్ రిఫైనరీ నిర్వహణ

కాస్రా, అక్టోబరు 4: ఆంగ్లో ఇరానియన్ నూనె సంస్థ రిఫైనరీ మేనేజరు, వి. ఎం. రాస్ అబడాన్ నుండి నేడు ఇక్కడికి వచ్చారు. "ఎప్పటికైనా పర్షియాకు తిరిగి వెళ్ళగలమని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. రిఫైనరీ గురించి ఆయన ఇలా అన్నారు. "పర్షియనులు దానిని నడుపుకొనేవరకు నా విశ్వాసం. తమతరఫున ఇతరులు దానిని నడపడానికి కూడా వారు అంగీకరించరు. అంతేకాదు రిఫైనరీ నిర్వహణకు విదేశీయ సాంకేతిక నిపుణులు వారికి లభ్యమౌతారని నేనుఅనుకోను."

జర్మన్ నిపుణులు

పర్షియా జాతీయ నూనె సంస్థాధ్యక్షుడు హుస్సేన్ మక్కి నేడిక్కడి నుండి టెహరాన్‌కు బయలు దేరారు. ఆయన ప్రధాని మొసాదిక్‌తో కలసి న్యూయార్కుకు వెళ్లుతారని తెలుస్తున్నది. మక్కి ఇలా ప్రకటించారు:- రిఫైనరీలో పని చేయడానికి మేము ఇదివరకే పని నుండి జర్మన్ నిపుణులను, ఒక స్విస్ నిపుణుని నియమించాము. వారు త్వరలోనే అబడాన్ చేరుతారు. పర్షియా జాతీయ నూనె సంస్థలో పని చేయడానికి అంగీకరిస్తే బ్రిటిష్ వారికి స్వాగతం మీయగలము.

సట్లెజ్ నదిప్రవాహాన్ని మళ్లించి వేయడానికి కరాచీ ప్రయత్నం

నది ఎగువభాగంనుంచి పెద్దకాల్వ త్రవ్వకం

న్యూఢిల్లీ, అక్టోబరు 4 ఫిరోజ్పూర్ రిజర్వాయరుకు ఎగువ సట్లెజ్ నదిలోంచి ఒక బ్రహ్మాండమైన కాలవ తీసి, ఆ నదిజలాన్ని యావత్తూ, ఒక్కబొట్టు కూడా ఇండియాకు వెళ్లనివ్వకుండా, తామే ఆక్రమించుకోవాలని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

అసలు దేశ విభజన జరిగిన కొద్దిరోజులకే పాకిస్తాన్ ఇంజనీర్లు యీ కాలవ తవ్వటం మొదలు పెట్టారు. కాలవ ఇప్పటికే పూర్తిగాతయారైంది. దీని ద్వారా సట్లెజ్ నదీజలాన్ని దీపాల్పూర్ కాలవలోకి మళ్లించాలని వారి ఊహ. పాకిస్తాన్ ఇంజనీర్ల ఈ ప్రయత్నం సఫలమయితే, ఫిరోజ్‌పూర్ హెడ్‌వర్క్సులో యీ నీరసేకూటవుండదు. అంటే అక్కడ్నుంచి ఇండియాలోకి తీసిన కిసాన్ కాలువ, తూర్పు దిశగా ప్రవహించే ఇతర కాలవలు నిరుపయోగమై పోతాయి. దీనివల్ల ఇక్కడి ప్రాంతం అంతా మళ్లీ పూర్వంవలె మరుభూమిగా తయారు అయిపోయే ప్రమాదం వుంది.

ఇట్టిది జరగకుండా వారించడం కోసం భారత ప్రభుత్వంవారు సట్లెజ్ మీద యింకా ఎగువన హరికేపద్ద ఒక అవకట్ట కట్టడానికి ప్రారంభించారని అధికార రీత్యా తెలియవచ్చింది. హరికేదగ్గర ఆ పని కట్టకడితే సట్లెజ్‌లోయ అంతా ఎడారిగా మారిపోతుందని పాకిస్తాన్‌లో అప్పుడే ప్రచారం కూడ ప్రారంభం అయింది. నిజానికి ఇలాంటి అవకట్టలు ఈ నదికి ఇతః పూర్వమే అనేకచోట్ల కట్టివున్నాయనీ, ఈ పరికి అవకట్టవల్ల సట్లెజ్‌లోయ ఎడారిగా మారిపోతుందనడం అర్థంలేని మాటఅనీ, అధికారవర్గాలు ఈ ప్రచారాన్ని ఖండించాయి.

పాకిస్తాన్ ఇండియామీద ఇలాంటి దుష్ప్రచారాలు సాగించడం తమకేమీ కొత్తకాదనీ, ఇదివరకు జరిగిన అనేక దుష్ప్రచారాల్లో ఇది ఒకటిఅనీ వారు తోసిపారేశారు.

'హైదరాబాద్ భవిష్యత్తును తేల్చే అధికారం శాసనసభకు ఇవ్వాలి'

సంస్థాన సోషలిస్టుపార్టీ లక్ష్య వివరణ

హైదరాబాదు, అక్టోబరు 4: పరోక్షపద్ధతిలో ఎన్నికలు కానున్న సంస్థాన శాసనసభకు నిజాంనవాబు ప్రతిపత్తినీ, సంస్థాన విభజననూ నిర్ణయించే అధికారం మొట్టమొదట ఇవ్వాలని హైదరాబాదు సోషలిస్టుపార్టీవారు ఇవాళ కోరారు.

నిజాం నవాబుకు ఉద్వాసనం చెప్పడం పార్టీ ఆశయమయినట్లు హైదరాబాదు సోషలిస్టుపార్టీవారు అనుబంధ ఎన్నికల ప్రణాళికలో పెట్టడం జరిగింది. కూకేగనక అధికారం కట్టబెట్టబడితే, ఇప్పటికే దాదాపు పరంప్రభుత్వం పెట్టబడిన పాగుతున్న కీలక పరిశ్రమలు జాతీయంచేసి వేస్తాము. కుటీరపరిశ్రమలను పెంపొందిస్తాము. రిక్షా, న్యాయ, ఖాదీ అధికారాలను గ్రామ పంచాయితీలకిచ్చివేస్తాము. గ్రామాలను పునర్నిర్మాణం చేయడానికై వాటికి యింకా ఎక్కువ ఆర్థిక సౌకర్యం కల్పిస్తాము." అని అందులో వారు పేర్కొన్నారు.

బిందూగారి అభిప్రాయం

"భాషలవారీగా సంస్థానాన్ని విభజించడమనేది యీ విషయమైన యావద్భారత అభిప్రాయంమీద ఆధారపడివుంటుంది" అని హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు బిందూగారు ఈ దినమన్నారు. ఈ విభజన విషయం సంస్థాన కాంగ్రెసు త్వరలోనే జారీ చేయబోతున్న అనుబంధ ఎన్నికల ప్రణాళికలో ప్రస్తావించ బడిందని కూడా ఆయన చెప్పారు.

"ఈ అనుబంధ ఎన్నికల ప్రణాళిక అంతా సిద్ధమై కేంద్ర సంఘంవారి అనుమతి కోసమై వేచివున్నది. ఈ విషయమై నిజామాబాదు సభలో చేసిన తీర్మానాన్ని హైదరాబాదు కాంగ్రెసు ఎన్నటికీ మీరిపోదు" అని బిందూగారు వివరించారు.

అఫ్ఘనిస్థాన్‌కు చిత్రాల్ యువరాజా పారి

ఢిల్లీలోని కాబూల్ రాయబారి ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 4: పాకిస్తాన్‌లోని చిత్రాల్ సంస్థానం యువరాజు ఒక మాజీమంత్రినీ, కొంతమంది పరివారాన్నీ తీసికొని 30 రోజులక్రిందటఅఫ్ఘనిస్థాన్‌కు ఎదారి లయి పోయిన మాట నిజమేనని, ఇండియాలోని అఫ్ఘన్ రాయబారి డా॥ నజీబుల్లాఖాన్ ఈవేళ యిక్కడ చెల్లడించాడు.

చిత్రాల్ సంస్థానాధిపతి పెషావర్‌లో గృహనిర్బంధంలో వున్నట్లు తెలుస్తున్నది. పాకిస్తాన్ ప్రభుత్వపు రాజకీయ ప్రతినిధి సంస్థాన పరిపాలనను తన స్వకీయం చేసుకొన్నట్లూ, దానికి భిలితంగా సంస్థానం అంతటా అశాంతి ఏర్పడినట్లూ తెలుస్తున్నది. చిత్రాల్ సంస్థానం యువరాజు అఫ్ఘనిస్థాన్‌కు పారిపోవడానికి మూడు ముఖ్య కారణాలున్నాయి. ఒకటి, పాకిస్తాన్ ప్రభుత్వం యొక్క అభిమతానికి వ్యతిరేకంగా, ఫక్తూనిస్థాన్ ఉద్యమంలో ఆయన చేరిపోవటం, రెండు, పాకిస్థాన్ ప్రభుత్వం స్వసంస్థాన వ్యవహారాల్లో నిర్బంధాత్మకంగా కలుగజేసుకోవడం; మూడు అడ్మిని స్ట్రేటెడ్ ప్రాంతాల విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం తీసకు ఎంతమాత్రం పనికి పోవటం; ఇన్ని కారణాలు తోడై ఆయన పారిపోక తప్పని పరిస్థితి ఏర్పడిందని పత్రికల్లోగారు వివరించారు.

రాష్ట్రపతి అమెరికా రష్యాల శాంతిసంధి

వాషింగ్టన్, అక్టోబరు 4: పరమాణుశక్తి విషయంలో అమెరికా, రష్యాలమధ్య ఒక ఒడంబడిక జరిగేటట్లు చేయటానికి అమెరికా కాంగ్రెసు పరమాణుశక్తి సంఘాధ్యక్షుడు బ్రయన్ మెక్‌మేహన్, ఒక కొత్త ఉద్యమం ప్రారంభించ నున్నారు. ఈ ఉభయ దేశాలు 50 సంవత్సరాల శాంతి సంధి జరుపుకోవాలని కూడా ఆయనకోరిక. రష్యాలో మరొక అటమిక్ బాంబు ప్రేలినట్లు వచ్చిన వార్తలే ఆయన ఈ కొత్త ఉద్యమప్రారంభ ప్రయత్నాలకు కారణమని తెలుస్తున్నది.

ఇటీవల రష్యా ప్రజలపట్ల స్నేహభావం ప్రకటిస్తూ అమెరికా పెనేట్ ఒక తీర్మానం చేసినది. దానిని అధ్యక్షుడు ట్రూమన్ సుప్రీం సోవియెట్ అధ్యక్షుడు స్వెర్నిక్‌కు పంపారు.

నవంబరు 6 లోపుగా కొరియా యుద్ధవిరమణ జరగకపోతే

చైనా, ఉత్తరకొరియాలపై అదనపు ఆర్థిక సైనికఆంక్షలు జరపాలని అమెరికా ప్రతినిధి

సమితికేంద్ర కార్యాలయం, అక్టోబరు 5: "నవంబరు 6వ తేదీలోగా కొరియా యుద్ధ విరమణ జరుగకపోతే, చైనా ఉత్తర కొరియాలపై అదనపు ఆర్థిక సైనిక ఆంక్షలు విధించే విషయాన్ని సమితి జనరల్ అసెంబ్లీ పరిశీలించ వలసి ఉన్నది." సమితిలోని అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు ఎర్నెస్టు గ్రాస్ గతిరాత్రిపై విధంగా ప్రకటించారు. నవంబరు 6వ తేదీని పారిస్‌లో సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభ మౌతుంది.

కొరియా విషయంలో చైనా వైఖరి

టోకియో, అక్టోబరు 4: "కొరియా వివాదం విషయంలో చైనా వైఖరిని ఇండియా అవలంబిస్తున్న" దని చైనా జాతీయ దినోత్సవాలలో పాల్గొన్న భారత ప్రతినిధి వర్గనాయకుడు చెప్పినట్లు పెకింగు రేడియో నేడు ప్రకటించినది.

అఖిల భారత శాంతి సంఘం తరఫున చైనాకు వెళ్ళిన ప్రతినిధి వర్గనాయకుడు పై విధంగా ప్రకటించారు. ఆయన ఇంకా ఇలా చెప్పారట:-

"పోలిటోట్ యూనియన్, చైనాలు శాంతికే కాంక్షిస్తున్నవని ప్రతిభారతీయుడు నిశ్చయించు. బ్రిటిష్, బిట్స్ స్వతంత్ర జర్మనీ, జర్మాలు ఏర్పడాలని మేము కోరుతున్నాము. స్టాలిన్, మావోసేటుంగ్‌ల నాయకత్వంక్రింద త్రపంచ ప్రజలందరు త్వరలోనే విశ్వశాంతి కొరకలరని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము."

మొత్తం 14 దేశాల ప్రతినిధులు జాతీయ దినోత్సవాలకు హాజరైనారని పెకింగు రేడియో ప్రకటించినది.

అధ్యక్షుడు మావోటో ఇలా చెప్పారు:- "అమెరికా సామ్రాజ్య వాదానికి భయపడవలసిన పనిలేదు. కొరియాలో ఒక ఏడాదిపాటు పోరాడిన తరువాతి అమెరికన్ సామ్రాజ్య వాదులు శాంతి రాయబారాలు ప్రారంభించక తప్పని పరిస్థితికి వచ్చారు."

ఆర్. కె. పాటిల్ నియామకంపై విమర్శ

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, అక్టోబరు 4: కాంగ్రెస్ ఎన్నికల కమిటీకి ఆర్. కె. పాటిల్‌ల నియామకాన్ని గూర్చి కొన్ని విమర్శలు బయలుదేరాయి. ప్లానింగు కమిషన్ సభ్యుడై వున్నందున పాటిల్ ప్రభుత్వోద్యోగి క్రిందకే వస్తాడనీ, అందువల్ల ఆయన ఒక రాజకీయసంస్థకు కార్యకలాపాలలో పాల్గొనడం సమంచితం కాదనీ ఈ విమర్శల సారాంశం. ఆయన కేవలం ప్రభుత్వోద్యోగి అయివుండడమే కాక వచ్చే జనరల్ యెన్నికలలో పోటీ చెయ్యాలనికూడా ఉద్దేశిస్తున్నాడు.

కళా వెంకటరావు గారు

మదరాసు, అక్టోబరు 5: ఆరోగ్యమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు 6 తేదీని కలకత్తా మెయి

గంటల పంచాంగం

ఖర సం॥ ఆశ్వయుజ శు॥ షష్ఠి
1951 సం॥ అక్టోబరు 6 శనివారం
శు॥షష్ఠి రా॥ 8-47వ్య॥ రా॥ 6-26వర్జ్యం
రా॥ 1-56 ల 3-26 వ॥.

శు॥ సప్తమి అక్టోబరు 7 ఆదివారం
శు॥ సప్తమి సా॥ 6-33 మూ॥ సా॥ 4-57
వర్జ్యం వ॥ 8-27 ల 4-57 వ॥.

ఆంధ్రపత్రిక

ఒడలెరయని యొదరిందిన కరవడ,
యుక్రియము తన మదుంబుల కగి జా
కొరులకు నవమేయుటకిని నరాయణము
పరమదర్శనపటమం కెంపె (మహాభారతము)

ఖర సం॥ ఆశ్వయుజ శు॥ షష్ఠి
శనివారం

ప్రాజెక్టులు ప్రాంతీయావసరాలు

"ప్రస్తుతం కావేరీ-మెట్టూరు ప్రాజెక్టు క్రింద సాగవుతున్న భూములకు పూర్తిగా నీరు సమకూర్చి, ఆ ప్రాంత అవసరాలు తీరిన తరవాత మిగులుగా ఉన్న నీటినే సేలంజిల్లా ఉపయోగార్థం దిగువ భవానీ ప్రాజెక్టుకు తీసుకుపోవడం జరుగుతుంది." రాష్ట్ర పబ్లిక్ వర్క్సుశాఖామంత్రి భక్తవత్సలంగారు ఈ సంవత్సరం ఏప్రిల్ 11 న పట్టుకోట మిరాశీదారులకు ఇచ్చిన హామీ ఇది. పులిచింతల ప్రాజెక్టు కోసరం ఆందోళన చేస్తున్న కృష్ణా నదీ తీరంవారైనా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ ఉంది ఈ మాత్రం హామీ ఇవ్వమనే రాష్ట్రప్రభుత్వంవారు ఇలాంటి హామీ ఇవ్వడానికి బదులు సర్కారు-రాయలసీమ ప్రాజెక్టులు ఒకదానికొకటి శత్రువైనట్లు నిరూపించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నం సఫలంకాకుండా చేయడమే ఆంధ్రనాయకుల కర్తవ్యం.

ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రం ఏర్పడి తీరవలసిందే అని ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ స్పష్టంచేశారు. మద్రాసు కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ రామకృష్ణంరాజుగారు ప్రకటించినట్లు ఆంధ్రరాష్ట్రం అంటూ ఏర్పడినప్పుడు రాయలసీమ ప్రాంతం ఆ రాష్ట్రంలోనే చేరిపోతుంది. కనుక నేటి ఉమ్మడి ప్రభుత్వం సంకల్పించిన ప్రాజెక్టులవల్ల ఇటు రాయలసీమ లాభించినా, అటుకోస్తాజిల్లాలు ప్రయోజనాన్ని పొందినా యావదాంధ్రమూ అభివృద్ధి పొందినట్లే అవుతుంది. ఆతృప్తితోనే 1937 వ సంవత్సరంలో రాయలసీమ సర్కారు నాయకులు శ్రీబాగు ఒడంబడికను కుదుర్చుకున్నారు. "రాయలసీమ, నెల్లూరుజిల్లాలు ఆర్థికంగా, వ్యవసాయకంగా శీఘ్రంగా అభివృద్ధి పొందికోస్తాజిల్లాలతో సరిసమాన స్థితికి రావడానికి వీలుగా పదేళ్లవరకూగానీ, అంతకు మించి అవసరమైనంత కాలంవరకూగానీ కృష్ణా, పెన్నారు, తుంగభద్ర నీటిని ఆ ప్రాంతములు వినియోగించుకొనడానికి అవసరమైన సదుపాయాలు కల్పించాలి." అని శ్రీబాగు ఒడంబడిక నిర్దేశించినది.

కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు నెల్లూరు, రాయలసీమజిల్లాలకు మాత్రమే పూర్తిగా ఉపయోగపడితే, ఆ ప్రాజెక్టు నిర్మాణానికి కోస్తా ప్రాంతంవారు ఎవ్వరూ అభ్యంతర పెట్టరు. అలాగే కాయలసీమకుకూడా న్యాయంగా ఉంది అనే పీఠ కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు కంటే రామపాదసాగరు ప్రాజెక్టు ఎక్కువ ప్రయోజనకరమని గ్రహించితే వారు రామపాదసాగర్‌కుగాని, మరొక ప్రాజెక్టుకుగాని అభ్యంతర పెట్టరు. వాస్తవానికి మూడేళ్ళ క్రితం మద్రాసు ప్రభుత్వం - రామపాదసాగర్ ప్రాజెక్టా? కృష్ణా - పెన్నారు ప్రాజెక్టా? అని ప్రశ్నిస్తే రామపాదసాగర్ ప్రాజెక్టే ముందు సాగించవచ్చునని రాయలసీమ రైతాంగం అసంధిగ్ధంగా సమాధానం చెప్పింది.

ప్రాజెక్టుల విషయంలోగాని, మరితర విషయాల్లోగాని కోస్తా రాయలసీమ అపేక్షలు పరస్పర విరుద్ధములు కావనీ, ఒకరికి ప్రయోజనకరమైనది మరొకరికి ప్రమాదకరమైనది కాజాలదని, తుంగభద్ర ప్రాజెక్టు విషయంలో కోస్తా జిల్లాలవారు, రామపాదసాగర్ ప్రాజెక్టు విషయంలో రాయలసీమవారు ప్రదర్శించిన వైఖరి వల్లనే స్పష్టమౌతున్నది.

తిరిగి ఇప్పుడు కృష్ణా - పెన్నారు, పులిచింతల విషయంలోనూ ఉభయులూ అట్టి వైఖరినే ప్రదర్శించాలి. కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు స్వరూపం ఇంతవరకూ స్థిరపడలేదు ఏ కాలవక్రింద, ఏ జిల్లాలో ఎంత భూమి సాగవుతుందో తెలియదు. ప్లానింగ్ కమిషన్ సూచనలను అనుసరించి ప్రాజెక్టు స్వరూపంలో మరికొన్ని మార్పులను రాష్ట్రప్రభుత్వం చేస్తున్నట్లు కూడా వార్తలు వస్తున్నవి. వీటిన్నిటినీ మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన కృష్ణా - పెన్నారు ప్రాజెక్టు రాయలసీమకు ఎక్కువగా లాభిస్తుందా లేక తెంగల్పట్టు, దక్షిణ ఆర్కాడు జిల్లాలకూ, చెన్నపురానికిమాత్రమేఎక్కువగా లాభిస్తుందా అన్న ప్రశ్నలకుసరియైన సమాధానం చెప్పడం కష్టమౌతున్నది. కృష్ణా-పెన్నారు వల్ల చిత్తూరుజిల్లాకు ఏమి లాభం లేదని ఆ జిల్లాప్రతినిధులు చెప్తున్నారు. కడపజిల్లాలో నుతేక్షేత్రములైన తోట భూములన్నీ మునిగిపోతవని ఆ జిల్లావారు మూడేళ్లుగా ఆందోళన చేస్తూ వచ్చారు.

వీటివల్ల నష్టం అవుతున్న విషయం ఏమంటే, నష్టం అనేది లేకుండా ఈ ప్రాజెక్టువల్ల లాభం పొందేది అటు కర్నూలు, ఇటు నెల్లూరు, తంగల్పట్టు, దక్షిణ ఆర్కాటుజిల్లాలు మాత్రమే అని. కర్నూలు, నెల్లూరుజిల్లాలు లాభం పొందుతూ ఉన్నందుకు సంతోషించవచ్చు. కాని గుంటూరు, కృష్ణా, కడప, చిత్తూరుజిల్లాల అభివృద్ధికి తోడ్పడగల కృష్ణానదీ జలాన్ని ఆ జిల్లాలకు అందకుండాచేసి, తెంగల్పట్టు, దక్షిణ ఆర్కాడు జిల్లాలకు అందచేయడం ఏమి న్యాయం అనే పులిచింతల ప్రాజెక్టు నిర్మాణానికి ఆందోళన చేస్తూ ఉన్నవారు అడుగుతూ ఉన్న ప్రశ్న. రాష్ట్రప్రభుత్వం ఇలా చేస్తూఉండనే వీరి విచారం.

కావేరీ-మెట్టూరు ప్రాజెక్టు నీటిని ఆ ప్రాంతీయుల అవసరాలు తీరకముందు దిగువ భవానీ ప్రాజెక్టుకు తరలించి సేలంజిల్లావారికి నీటిపారుదల సౌకర్యాలు కల్పించడం సాధ్యం గాదని, అలాంటిది జరుగదని చెప్పిన రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి కృష్ణానీరువిషయంలో అందుకు పూర్తిగా విరుద్ధమైన ఈ విధానాన్ని అనుసరించడం ఏమి న్యాయంగా ఉంది అనే ప్రశ్న అడుగుతున్నప్రశ్న.

ఇందుకు మద్రాసుప్రభుత్వం చెప్పిన సమాధానాలు తృప్తికరంగా ఉంటే కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు పూర్తి అయి రాయలసీమ సర్వతోముఖాభివృద్ధి పొందేవరకూ పులిచింతల ప్రాజెక్టును విచారణ దశలోనే ఉండడానికి కృష్ణా, గుంటూరుజిల్లా రైతాంగానికి ఎట్టి అభ్యంతరమూ ఉండదు. మద్రాసు ప్రభుత్వంవారు ఆగస్టు 24 వ తేదీన కృష్ణా-పెన్నారు, పులిచింతల ప్రాజెక్టుల మంచిచెడ్డలను వివరిస్తూ చేసిన దీర్ఘప్రకటనలో "పులిచింతల ప్రాజెక్టు సాంకేతికంగా నిర్మాణసాధ్యం"కాదనే అభిప్రాయం కన్పరచారు అందుకు కలనల్ ఎల్లిస్ అభిప్రాయాలనే ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కాని ప్రస్తుతపు చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటాచారిగారు ఇటీవలనే పులిచింతల ప్రాజెక్టు ప్రాంతాన్ని స్వయంగా పరీక్షించి "ఈ ప్రాజెక్టు సాంకేతికంగా నిర్మాణసాధ్యమే" అని ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు మొన్న మేము ప్రచురించిన వార్తవల్ల స్పష్టమౌతున్నది.

కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు నిర్మాణంవల్ల ఆంధ్రప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన విద్యుచ్ఛక్తికూడా ఉత్పత్తి అవుతుందన్నది ఈ ప్రాజెక్టు రెండో విశిష్టతగా ప్రభుత్వ ప్రకటన పేర్కొన్నది. పులిచింతల ప్రాజెక్టువల్ల ఇలాంటి లాభం ఉండదన్నారు. మాచ్‌ఖండ్ ప్రాజెక్టు పూర్తిఅయితే సర్కారుజిల్లాలకు సరిపోయేటంత విద్యుచ్ఛక్తి ఆ ప్రాజెక్టు క్రింద తయారవుతుంది. కృష్ణానీటివల్ల శ్రీశైలంవద్ద విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయడానికి అవకాశం ఉన్నట్లు ఇదివరకే తేల్చివేయబడింది. రామపాదసాగరం ప్రాజెక్టుక్రింద రాష్ట్రానికి అంతటికి సరిపోయే విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. ఈ పరిస్థితుల్లో పులిచింతల ప్రాజెక్టు క్రింద విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాదనే విచారం ఆంధ్రులకు ఎవ్వరికీ లేదు. నీటిపారుదల ప్రాజెక్టు లన్నింటివల్లా విద్యుచ్ఛక్తికూడా ఉత్పత్తి కావాలనే సిద్ధాంతం ఎక్కడ ఉందో తెలియదు.

ఈ సందర్భంలో ఆంధ్రులు యావన్మందీ గుర్తించవలసిన విషయం ఒక్కటే కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు ప్రస్తుత ప్లాను ప్రకారం ఏర్పాటైతే పులిచింతల ప్రాజెక్టు నిర్మాణానికి అవకాశం ఉందా? అలా గాక పులిచింతల ప్రాజెక్టు నిర్మాణానంతరం రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు ఉపయోగపడే విధంగా కృష్ణా - పెన్నారు ప్రాజెక్టు నిర్మాణానికి అవకాశంలేదా? ఈ విషయాలకు ప్రభుత్వం సమాధానమివ్వడం లేదు, ఈ ప్రశ్నలకు సరియైన సమాధానాన్ని ఇచ్చి ఇప్పటి కలతలను తొలగించవలసిన బాధ్యతను కేంద్ర ప్రభుత్వమైనా స్వీకరించాలి. "సాంకేతికంగా నిర్మాణసాధ్యం" అయి సాగు విస్తీర్ణ అభివృద్ధిని సాధించడంలో కృష్ణా-పెన్నార్ అంతరాయాలు కలిగించడానికి ప్రయోజనకరమైన ఈ పులిచింతల ప్రాజెక్టును రాష్ట్రప్రభుత్వం ఎందుకు అడుగున పెట్టివేస్తున్నదో కేంద్రప్రభుత్వం విచారించాలి.

మౌంట్ బాటెన్ దౌత్యం....(13)

మహాత్ముని మనస్సు మార్చడంలో మౌంట్‌బాటెన్ చూపిన చాకచక్యం

విభజనానంతరం అధికార నిర్వహణ విధానం : నెహ్రూ ప్రాతికూల్య వివరణ

వైస్రాయి భవనం, న్యూఢిల్లీ. జూన్ 4, 1947, బుధవారం.

ఇవ్వాళ్ల ఉదయం కేంద్ర శాసనసభా భవనంలో జాతీయ నాయకులతో మౌంట్‌బాటన్ గోష్ఠి జరిపారు. దాదాపు మూడువందల మందికి పైగా జాతీయ విజాతీయ విలేఖరులు ఈ గోష్ఠికి హాజరైనారు. ఈ సభలో మౌంట్‌బాటన్ అద్వితీయ ప్రజ్ఞాప్రాభవాలను ప్రదర్శించారు. ఇంతే ఇదిగా ఆయన ఇంతమంది విలేఖరులు సమక్షంలో సభలో ఇంతటి కార్యైశ్వర్యాన్ని ప్రదర్శించడం నే నింతవరకు ఎన్నడూ చూడలేదు. ఏం మాట్లాడాలో అందుకు వీలుగా ముందుగా కాగితం మీద ఆయన వ్రాసుకు రాలేదు. అయినా వారు వేసిన ప్రశ్నలకు మాట తడిబడకుండా సమాధానాలు ఇస్తూ, ఒక మాటు పావు గంటలకాలంపాటు ఆయన భారత రాజకీయ సమస్యాపరిష్కారానికై విభజన పథకాన్ని కరతలామలకంగా వివరించారు. పథకం ప్రయోజనం ఏమిటి? కాలాత్తు ఏమిటి? అదిగాగల విషయాలలో ఇంకా ఎవరికన్నా అనుమానాలుంటే, అని ఈ పుస్తకాన్నంతా తిప్పకుండా తొలగిపోయి వుండాలి. అయినా ఈ పద్ధతికాదే ఖరులువున్నారే, వారు వృత్తిరీత్యా సంశయాత్ములు.

ఒక విలేఖరి అంతేనిని, జిన్నా 'నడవా' పంగతి ఏమైందని ప్రశ్నించాడు. నిజానికి ఆ విషయమై పథకంలో ఒక్కముక్కగూడా లేదు. మౌంట్‌బాటన్ ఈ ప్రశ్నకు ఇచ్చిన సమాధానం విచిత్రంగా వుంది. ఆ విలేఖరిని వుద్దేశించి "అయితే, పథకంలో ఏ పేరానుగురించి నీవు మాట్లాడుతున్నదో?" అని ఆయన ప్రతిప్రశ్న వేశాడు. నీళ్ళుమింగుచు, గురించిన ప్రస్తావన వచ్చింది. ఈ పథకంలో ఎన్నో అంశాలువున్నాయి. అన్నింటికన్నా ఈ నీళ్ళుమింగుడు, నన్ను చాలా నీరుకాకు పెట్టింది, అని ఆయనఅన్నారు. పరిహద్దు నిర్ధారకసంఘం విషయమై విలేఖరులు ప్రశ్నలన్నీ ఒత్తిడిని ఇనుపడింపజేశారు. పంజాబులోను, బెంగాలులోను, పీర్లెట్ జిల్లాలోను, మస్లిం లు అధిక సంఖ్యాకులుగావున్న ప్రాంతాలను తేల్చివాటికి గాను దీన్ని ఏర్పాటు చేస్తున్నారు. అస్సాంలో గూడా అట్టిప్రాంతాలేవో నిర్ణయించి హద్దులు దిద్దడం గూడా ఈ సంఘం నిర్వహించవలసిన కర్తవ్యాలలో ఒకటి. అయితే ఈ విభజన వ్యవహారాని కంతటికి అస్తి ప్రాతిపదిక ఎమున్నా అవుతుందా అని ఒక నీళ్ళుమింగుడు ప్రశ్నించాడు. మౌంట్‌బాటెన్ నవ్వుతూ ఇలా సమాధానం ఇచ్చారు. రాజాగారి ప్రభుత్వం అస్తి ప్రాతిపదికగా కేవలవిభజనకు అంగీకరించడం ఎన్నడూ వుండదు. అందులో ఇప్పటి ప్రభుత్వానికి అట్టి పద్ధతి అసలే గిట్టదు.

అధికార ప్రసాదన సుముహూర్తం

ఈ సమావేశంలో మౌంట్‌బాటెన్ అధికార ప్రసాదనాదికి కర్మకాండ అంతా ఆగస్టు 15 న జరగవచ్చునన్న సూచనను బయటపెట్టారు. ఆ రోజున భారతదేశంలో ఏర్పడనున్న రెండు అధినివేశాలకు అధికారం దత్తం చేయబడవచ్చునని ఆయన అన్నారు. ఇక ఈ అధినివేశ ప్రతిపత్తిని గూర్చి ఆయనకు విలేఖరులు వేసిన ప్రశ్నలకు అంతులేదు. దేవదాస్ గాంధితో కొంత తర్జుమాకు కూడా దిగవలసి వచ్చింది. ఈ విషయాన్ని గూర్చి దేవదాస్ గాంధీ అడేపనిగా ప్రశ్నలువేసి, తర్జుమాకు దిగి, ఒత్తిడిని ఎక్కువ చేయడం వల్లనే, మహాత్మునికి ఈ విషయంలో ఏదో కొంత అనుమానం కల్గివుంటుం దన్న సమ్మకం వారికు కల్గింది.

మౌంట్‌బాటెన్‌కు యుండు ఈ విషయం అర్థంకాలేదు. దేవదాస్ గాంధీ ఈ విషయాన్ని గూర్చి తన్ను ఇంతగా ఎందుకు క్రొత్తుపరిచేస్తున్నాడో, ఆయన మనస్సుకు కట్టెందుకాదు. దేవదాసు వారాన్నంతకూ నిండిలేక లేక పాకాంశం ఇది. భరతఖండంలో రెండు అధినివేశాలను ఏర్పాటు చేస్తామంటున్నారు. ఒకదానికి అట్లా అధినివేశ ప్రతిపత్తిలో తృప్తిపడటం సాధ్యం కాదనుకోండి. అప్పుడు ఈ రాజ్యాలలో ఏ ఒక్క రాజ్యమో తనంతటతానై ఆ అధినివేశ ప్రతిపత్తిని పొందుతానంటే, అట్టి యత్నాన్ని బ్రిటిష్‌వారు తిరస్కరించాలి. అదికాక, కామన్‌వెల్త్ సభ్యత్వము విషయం ధరతఖండం అంతా కలిసి, ఒక నిర్ణయానికి రావాలని మరతు పెట్టాలి. ఈ విషయంలో ఏ రాజ్యాంగ పరిషత్తుకు ఆ రాజ్యాంగ పరిషత్తుకు ఏదో ఒక నిర్ణయానికి రావలసిందిగా కోరడం, అల్లకల్లోలానికి కారణీయుడు మేనగాని మరేమీ లేదు. అట్టి అవకాశం ఇవ్వడంలో ఎంతో ఉపద్రవం నిభృతమై వుంది. ఇప్పుడు దేవదాస్ ఈ వాదనకు దిగాడంటే, ఇంకా కొందరిని అధినివేశ ప్రతిపత్తి అంటే స్వాతంత్ర్యం కన్నా తక్కువదన్న అర్థం పిక్కతింటున్నట్లు వ్యక్తం అవుతూనే వుంది. అదీ కాక పాకిస్తాన్ - కామన్ వెల్త్‌లో చేరి, ఇండియా బయటవుండి పోవడానికి నిశ్చయించుకున్న పక్షంలో పాకిస్తాన్ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి స్థావరంగా ఏర్పడిపోతుందేమో నన్న అనుమానం గూడా ఒకటి ఉత్పన్నమాతున్నట్లు తేలిపోతూనే వుంది.

ఈ వాదాన్ని పురస్కరించుకొని మౌంట్‌బాటెన్ అన్న తుది మాటలు ఇవి: ఇప్పుడు అధినివేశ ప్రతిపత్తిని గూర్చి ఇన్ని ప్రశ్నలు విన్న అనంతరం, ప్రజలకు ఒక్క విషయం అర్థం కాలేదని నాకు తెలిసివచ్చింది. ఈ అధినివేశ ప్రతిపత్తి అనే శబ్దం అంటే నే వారికి ఏదో కొంత అనుమానం వున్నట్లు తోస్తుంది. అధినివేశ ప్రతిపత్తి అంటే స్వాతంత్ర్యం అన్నదానికి ఇంకోమాటేగాని, దానికన్నా విపరీతం అయిన దేమీకాదు. అయితే, ఒక్క లేదామాత్రం వుంది. ఈ అధినివేశాలన్నీ కామన్‌వెల్త్‌లో స్వచ్ఛందంగా సభ్యరాజ్యాలై వుండిపోతాయి. ఇందులో గూడా ఒక రాజ్యానికి ఇంకో రాజ్యం పరస్పరం సహాయం చేసుకోవాలన్నది. కొల్లక్షేమాలపరస్పర విశ్వాసాన్ని, పరస్పర సుహృద్భావాన్ని ఇవి మారగొనగల్గ గలవన్నది, లక్ష్యాలుగా వుంటాయేగాని, మరి ప్రతిబంధకమున్నూ లేదు.

మౌంట్‌బాటెన్ ఈ ప్రత్యుత్తరం దేవదాస్ గాంధీకి వచ్చినంతోనేగదా తెలియదుగాని, గోష్ఠి ఎంతో ఉల్లాసంగా ప్రారంభం అయిందో, అంతకంటె ఎక్కువ ఉల్లాసకారియైన దిగ్విజయంపొందినట్లు పరిసమాప్తికివచ్చింది. గోష్ఠి అస్వస్థుడై వహించిన వల్లభాయిపటేల్ సభకు గైర్హాజరు అయినప్పటికీ ప్రకటించడం తిప్పలుగా విలేఖరులు పార్టీ క్వశ్చనులు ప్రకటించడం చూస్తే, గోష్ఠి ఎంత ఇదిగా రక్తికట్టిందో తేలిపోతుంది. ఆ తర్వాత ఆనాటి విలేఖరులలో కొంతమందితో నేను మాట్లాడాను. ఎజ్ మెల్లర్ డెయిలీ హెరాల్డు విలేఖరి. తాను మౌంట్‌బాటెన్ ఈ గోష్ఠిని చూచి నిజంగా దిగ్భ్రాంతుణ్ణయినానని, ఇట్టి అద్భుతాన్ని తాను ఎన్నడూ విని వుండలేదని, ఇక ముందు వింటానని గూడా అనుకోవడం లేదని నాతో అన్నాడు. ఎకో బ్రిటర్ ఇది దివ్య శక్తుల ప్రదర్శనంలాగా బాగా వుందని భావించాడు. బాబ్ స్టింకర్ ఒక్కడు, ఈ గోష్ఠివల్ల అమెరికన్ విలేఖరులలో కల్గిన చిత్త విపరీతాన్ని గుర్తించవలసిందిగా కోరాడు. అధినివేశ ప్రతిపత్తి అంటే స్వాతంత్ర్యమేనని, అట్లా స్వాతంత్ర్యం ప్రదానం చేయడం సాధ్యమని వారికి తెలియదు. బ్రిటిషువారు ఇండియాలో నిలువనీడకోసం చేస్తున్న ప్రయత్నం ఇది ఎంతమాత్రం కాదని ఈగోష్ఠిలో వారికి అర్థమైంది. ఇండియాకు బ్రిటన్ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ఇచ్చి వేసిందని ఇప్పుడు వారికి అవగతమైంది.

గాంధి మౌంట్‌బాటన్ సమావేశం

గోష్ఠిముగిసింది. ఇంతటికి వచ్చాం. అప్పటికిగాని; మౌంటుబాటన్‌కు దేవదాస్ గాంధీ మాట్లాడిన దానికి వెనుక ఏదో నిగూఢసంకేతం వుందని తెలియలేదు. మహాత్మాగాంధీకి ఏదో అనుమానం కల్గింది. ఇవ్వాళ్ళ సాయంత్రం ప్రార్థనా సమావేశంలో ఏదో తీవ్రవాఖ్యానం ఈపథకాన్ని గూర్చి తాను చేయనున్నట్లు ఆయన సూచనగా బయటగూడా పెట్టారు. కతిపయ రాత్రే, వాయసులు ఇంకా రేడియోమాట్లాడ్డానికి పూర్వమే, గాంధీ వారెట్టివారైనా విమర్శనకు అతీతులు మాత్రం కారని ప్రకటించి వున్నారు. నెహ్రూను ప్రత్యేకించి! అతడు రాజీ అవుగాక, అయితే ఆ రాజీ చేసిన ప్రతిదాన్ని అంగీకరించడం మన పనికాదు అతడు చేసిన పనిమంచిదైతే సరేనంటాం, ఆ పని మంచిదికాదనే ఖచ్చితంగా చెప్పివేస్తాం అని మాటలకు రెండు వైపులా పదును పెట్టి ఆయన మాట్లాడారు.

అసలు గాంధిమనస్సు ఎట్లాపనిచేస్తున్నదో తేల్చుకోవలసిన పనుయం ఆవశ్యకమైనదని మౌంటుబాటన్‌కు తెలిసివచ్చింది. ఇక ఒకనిర్ణయానికి రావడానికి ఎంతోసేపు పట్టలేదు. గాంధీకి ఏవో అనుమానాలువున్నాయి. వాటిని తీర్చకపోతే కొంపమునిగి పోతుంది. ఆ అనుమానాలు బలపడితే, ఆయన కాంగ్రెస్ తరఫునకంటూ తిగాలన్న నిశ్చయానికి రాకపూర్వమే ఈ పని పూర్తికావాలి. ఇన్ని ఆలోచించి, మౌంటుబాటన్ గాంధీని తన విడిదికి ప్రార్థనాసమావేశానికి పోతూ ఒక సారి వచ్చివెళ్లవలసిందిగా కబురు పంపారు. గాంధీ నిజంగా యాతనా సముద్రంలో పడికొట్టుకు పోతున్నారు. విభజనపథకాన్ని చూడగానే, ఆయనకు మొదట కల్గిన భావం తన జీవితం అంతా ఏ హిందూ ముస్లిం ఐక్యతకోసం కృషిచేశాడో, అది తన పథకంలో సర్వనాశనమై పోయిందికి అని మౌంట్‌బాటెన్ తన శక్తుల నన్నింటిని వినియోగించి, అది అట్లా జరగలేదని గాంధీకి నచ్చచెప్ప చూచాడు. మీరు దీనిని మౌంట్‌బాటెన్ పథకం అనుకోకండి. గాంధీ పథకం అనుకొని పరిశీలించండి అని ప్రాధేయపడ్డాడు. బలవంతంగా ఒకరిని ఒప్పించడం అయోగ్యం. స్వయం నిర్ణయాధికారం వుండాలి: బ్రిటిషువారు ఈ దేశంనుంచి యెంత తొందరగా పోతే అంత మంచిది: మొదలైన గాంధీ భావాలన్నీ ఈ పథకంలో వున్నాయి. అధినివేశ ప్రతిపత్తిపట్ల గాంధీ పాటుగ్రోతు లేగాని, విరోధిమాత్రం కాదు. యీ పథకం ఆ ప్రతిపత్తిని ఇస్తున్నది.

బల్లీ ఇచ్చటనూడా మౌంట్‌బాటెన్ విజయియై బయటపడ్డాడు. ఆ రాత్రి గాంధీ జెప్పిన మాటలనుబట్టి మాత్రానే, ఆ విజయం ఎంతటి ఊర్జిత మయిందో తెలుస్తుంది. దేశం విభక్తమౌతున్నదంటే అందుకు బ్రిటిషుప్రభుత్వంఎంతమాత్రం కారణంకాదు. వైస్రాయికి గూడా ఇందులో చేయి ఏమీలేదు. వారు గూడా ఈ విభజన ఎంతమాత్రం ఇష్టంలేదు. కాంగ్రెస్‌కుగూడాఅంతే. అయితే, హిందువులమూ, ముస్లింలమూ, మనలో మనం ఒక జాతికి రాలేకపోయినప్పుడు వైస్రాయికి ఇంతకన్నా వేరే గత్యంతరం ఏమివుంది. అని గాంధి ఆ రాత్రి ప్రార్థనా సమావేశంలో ఉపన్యసించారు. ఇదువారులవారి మధ్య సమావేశానికి పూర్వదానికి వైస్రాయి ఎంతకష్టపడింది గాంధీతోసభలో వివరించారు. ఇప్పుడు ఏ పథకాన్నైతే ప్రకటించారో, అది తిప్పు మరేదీ వారుకు యుచిందలేదు. దేశాన్ని అల్లకల్లోలంగా విడిచిపోవడం వైస్రాయికి ఇష్టంలేదు. అందువల్లనే ఈ ప్రయత్నాలన్నీ ఆయన చేశారు. అని ఆయన తెలియజెప్పారు గాంధీ హృదయాన్ని, మనస్సును గూడా ఇంత ఇదిగా, త్వరగా ఖచ్చితంగా తిరమాటనిశేటట్లు చేసుకోవడం ఈ వైస్రాయి చేతి సైనెట్టు మరి వైస్రాయికి గాని చేతకాలేదు.

కామన్సులో ప్రకటన

నిన్న జాయస్ లండన్‌నుంచి పంపిన తంతివార్త ఇవ్వాళ్ల కాపు అందింది. నిన్న కామన్సులో ఏమిజరిగిందీ అతడు ఇందులో వివరించాడు. ఇవ్వాళ్ల మధ్యాహ్నం ప్రధానిచేసిన ప్రకటనను వినడానికి కామన్సుకు ఒడ్డుబిరిగేటట్లు జనంవచ్చారు. పబ్బులలో సభాంగణం కిటకిట లాడిపోయింది. ఈ ప్రతిపాదనలు, ముందువాటిని ఇండియాలో ప్రకటించడం, అచ్చట ఆ ప్రతిపాదనలను ప్రజలు కాయకులు స్వీకరించిన విధం, అంతాగూడా పార్లమెంటులో అన్ని పార్టీలవారికి హృదయంగమంగా వుంది. అంతా ఇందుకు ఆమోదంతో తీలలు ఊస్తున్నారు. పార్లమెంటులో వివిధ పక్షాలవారున్నూ, ఈ విషయం పట్ల ప్రదర్శించిన వైముఖ్యమూ, విషయ పరిణామగుణము, విషయ విపరీతాంశములపట్ల పాటుగ్రోతులు ఇవిఅన్నీ యుద్ధకాలంలో అతి విషమఘడియల్లో తిప్పు ఇంతేగా మరేప్పుడు పొడుక్కోరించింది లేదు." అనంతరం వి. టి. సి. ఈ ఉదంతాన్ని ఏవిధంగా ప్రసారం చేసింది, ప్రజలు దానిని ఏవిధంగా స్వీకరించింది వివరించి నిజంగా ఇది మనఅందరి జీవితాల్లోను పరిశార్థతను పొందినదినం అంటూ జాయస్ తన తంతిని ముగించాడు.

సాయంత్రం ఏడు గంటలన్నరకు మౌంట్‌బాటన్ ఉద్యోగిబృందం సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈభారత రాజకీయ సమస్యకు ఒక్క తీరతీరబడిగా పరిష్కరించడం ఎవరికీ చేతకాలేపోయింది. ఇప్పుడు దానిని తీర్చడం దుకు ఆయనకే ఏ కాసుం లభించినదంటే, మూటుట ఇక చేతే చెప్పవలసిన పనే లేదు.

అప్పుడే సంస్థానాల వ్యవహారం తుప్పరగూరి తుపాను కొట్టుకున్న నూదనలు కాపు పొడగట్టాయి. సంస్థానాధిపులసంఘం అధ్యక్షుడూగా భోపాలు నవాబు పనిచేస్తూ వుండేవాడు. ఆయన ఇప్పుడు రాజీనామా ఇచ్చారు. ఒక రహస్య విధానాన్ని, స్వతంత్రమార్గాన్ని అనుసరించాలన్నది ఆయన భావంగా తేలిపోయింది. అది ఇప్పుడు పనిచేస్తుందా అన్న ఆలోచన గూడా ఆయనకు తిట్టలేదు. పదినుండీ చెప్పిమాచాలగాని, ఆయన ఆమాటలను పెడచెవిని పెట్టారు.

విభజనానంతర పరిపాలనా వ్యవహారాలను గూర్చిన నివేదిక నెహ్రూకు అంత సుచించినట్లుగా లేదు. దాని పట్ల ఆయనవైఖరి ఆ నమ కూలంగా వుంది. ఇక ఇప్పుడు ఇంటెరిం ప్రభుత్వం ఉనికిని, వ్యవహారాన్ని నిలిపి వుంచడం గూడా కష్టంగానే కన్పిస్తున్నది.

నాయకులతో తిరిగి మౌంట్‌బాటెన్ సమావేశం

వైస్రాయిభవనం: న్యూఢిల్లీ, జూన్ 5, 1947 గురువారం. ఇవ్వాళ్ల ఉదయం తిరిగి మౌంట్‌బాటెన్ నాయకులను కలుసుకొన్నారు. ఇది మూడో సమావేశం. ఈ సమావేశంలో విభజనానంతర పరిపాలనా వ్యవహారాలను గూర్చిన పేర్లిం సౌకర్యంగా చర్చింపబడింది. ఈ వ్యవహారం అంతా గొంతుకలో పెలకాయ లాగా మందగొడిగా సాగింది. ఏ తరహా నిర్ణయం నిర్ణయానికి రావడానికి భయపడి పోయింది. ఆ భయానికి నిజంగా అర్థంగూడా లేదు. ఆ నిర్ణయాలు ఇందుకుఅన్న ఎరుక గూడా వారిలో భాసించినట్లు తోచదు. ఈ పథకాన్ని అనుసరించి ఏర్పడ నున్న రెండు రాజ్యాలు సర్వతంత్ర స్వతంత్రాలు, సమానమైన హోదా, సమానమైన ప్రతిపత్తి కల్గినవి అన్న మాటలను చెప్పివచ్చేప్పిపదిగా జిన్నా చాలా తంటాలు పడ్డాడు. నెహ్రూ అందుకు అంగీకరించలేదు. ఇండియా ఇప్పుడు ఎట్లా వ్యవహరిస్తున్నదో, ఇకముందు గూడా అట్లాగే వ్యవహరించాలి పాకిస్తాన్ అన్నది మా అనుమతి మీద కొన్ని రాష్ట్రాలలో, కొన్ని ప్రాంతాలు విడిపోవడంవల్ల మాత్రమే ఏర్పడుతున్నది. ఇట్టి విధంగా ఏర్పడిన ఈ రాజ్యం భారత ప్రభుత్వ కార్యకలాపాలకు గాని, అది అనుసరిస్తున్న విదేశాంగ విధానానికి గాని అడ్డు తగలడం పనికి రాదు. అని నెహ్రూవాదించారు. పరిస్థితి ఈ విధంగా పరస్పర దూషణాత్మకం అయిపోయింది. ఇట్టి పరిస్థితులలో తాను ఇరువైపులవారి మధ్య మధ్యస్థం వహించి పని చేయనని మౌంట్‌బాటెన్ స్పష్టంగా చెప్పివేశారు. ముఖ్యంగా ఇంకా తేలవలసిన గడ్డు విషయాలు ఎన్నో వున్నాయి. వాటి విషయమై తాను ఏట్టి మధ్యవర్తిత్వాన్ని గాని నిర్వహించ వలచుకో లేదని ఆయన వారికి చెప్పారు. ఇక తన విషయాలు తేల్చడానికి, తమ ఇరువైపుల అంగీకారానికి వచ్చిన పక్షాన పరిష్కారాని ఏర్పాటు చేసుకోవడానికి కాంగ్రెసు నాయకులు లీగునాయకులుగూడా అంగీకరించారు.

విభజన పథకాన్ని ప్రకటించి ఇప్పటికి సరిగ్గా పదులకొలదిని

తిరిగి సగంకంటె తక్కువ ధరకు

15 రోజుల వరకు మాత్రమే

పేరొందిన స్విస్ వాచ్‌కంపెనీలో తయారైన రిస్టువాచీలు - ఎవరికి 5 సం॥ ల గ్యారంటీ



కర్మన్ పాకెట్ వాచి	24/- 11/-
.. సుపీరియర్ ..	28/- 13/-
ఇంగ్లీషు అలారం క్లాక్	26/- 13/-

NO 526. SIZE 6½

5 జాయల్సు రోల్డ్‌గోల్డ్ ..	36/- 34/-
10	46/- 45/-
15 .. .. 20 మెట్రోస్సు	50/- 48/-

NO 526. SIZE 10½

13 .. క్రోం కేసు ...	38/- 18/-
5 జాయల్సు క్రోం కేసు ...	54/- 28/-
15 .. రోల్డ్‌గోల్డు ...	98/- 48/-
15 .. .. 20 మెట్రోస్సు	110/- 52/-

NO-527, MIRAJ SHAPE SIZE 54

5 జాయల్సు క్రోం కేసు .	45/- 22/-
.. రోల్డ్‌గోల్డు ..	52/- 25/-

దేశవారీ అర్డరుకు సరిపడ నిలవ

PIONEER WATCH Co
POST BOX NO 1142 B CALCUTTA

కావలెను

ఇంకోల్లు (Inkole)(గుంటూరు జిలా బాపట్లతాలూకా) మా ఆంధ్ర దైనిక, వచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతి భాధ్యతపై విక్రయించుటకు స్కూల్ బెండర్లు కావలెను.

ప్రకటన

చీరాలలో (గుంటూరు జిల్లా) మా ఆంధ్ర దైనిక, వచిత్రవార, భారతి, మాసపత్రికలను వారి స్వంతిభాధ్యతపై విక్రయించుటకు శ్రీ అరవపల్లి చిన్న కోటేశ్వరరావుగారి స్థానే శ్రీ త్తగా శ్రీ కొత్తా వెంకటకృష్ణమ్మగారిని 6-10-51 నుండి నియమించడమైనది.

మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు.



సెలవులలో పోనుమాత్రం చార్జీ

బొంబాయి/లండన్ రు. 533 మిగుల్చుకొండి

ఆర్గోనాట్ మరియు కాన్‌స్టెలేషన్ ద్వారా విమాన ప్రయాణం చేయండి.

బొంబాయి నుండి	ప్రయాణ కాలం	వారానికి ప్రయాణాలు	మామూలుగా పోనుమాత్రం చార్జీ	సెలవులలో పోనుమాత్రం చార్జీ	మిగులు
లండన్	28 గం.	2	రు 2067	రు. 1534	రు. 533
			మామూలుగా రానుపోను చార్జీ	సెలవులలో రానుపోను చార్జీ	మిగులు
			రు. 3721	రు. 2762	రు. 959

ఈ సెలవులలో ప్రయాణ చార్జీలే అమ్‌స్టర్‌డామ్, బ్రస్సెల్స్, ఫ్రాంక్‌ఫర్ట్, జినీవా, మ్యూనిచ్, వీన్, వారెన్, రోమ్, వియెన్నా, జూరిచ్ లకు కూడా వర్తిస్తాయి. హాంబర్గ్, మరియు బిన్ బా లకు కూడా ఇట్టి సెలవులలో ప్రయాణ చార్జీలు కలవు.

యూరపుకు సెలవులలో పోను మాత్రం ప్రయాణ చార్జీలు 1951 డిసెంబరు నుండి 1952 ఫిబ్రవరి (ఈ నెలతో సహా) వరకు వర్తిస్తాయి. వత్తిమ రాగాలకు సెలవులలో రాను పోను ప్రయాణ చార్జీలు 1951 అక్టోబరు నుండి 1952 ఫిబ్రవరి వరకు, తూర్పురాగాలకు 1952 మార్చినుండి 1952 మే (ఈ నెలతో సహా) వరకూ వర్తిస్తాయి.

FLY·B·O·A·C—QANTAS

బి.ఓ.ఏ.సి. మరియు కాంటాస్ ద్వారా విమాన ప్రయాణంచేయండి

బి. ఓ. ఏ. సి. వారు నియమించిన మీ స్థానిక ఏజెంటుద్వారా బుక్ చేసుకోండి నలహా, వివరాలు తెలుపుటకుగాని, ఆదు ఇండియాలో బుక్కింగుకు గాని, అతడు మీ వద్ద ఆదనంగా పైసా వుచ్చుకోడు. లేక బుక్కింగుకు :- బి ఓ ఏ సి చిత్రా మహల్ హోటల్, బొంబాయి, పెరిపోర్ట 35815,36147,36215.

కాంటాస్ ఎంపైర్ ఎర్ వేస్ లిమిటెడ్‌తో చేరిన బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎర్ వేస్ కార్పొరేషన్

కొక్కొకశాస్త్రము

శ్రీ పురుషుడు ప్రస్తుతం సహాయపడే ఉత్తమ గ్రంథము ఇదే. మీ జీవితం అనుభవించేందుకు గాను. మీకు సహాయపడేందుకుగాను ఒక పోటా. రెండుపోటాలుగల 284 అనవసరాలన్నాయి మా దగ్గర దొరకే పుస్తకం ఇదొక్కటే వెల అ 8 మాత్రమే వెంటనే వ్రాయండి రహస్య పోటా కార్డులుకూడా మా వద్ద దొరుకుతాయి 25 కార్డుల సెట్టు అ 8 డబుల్ సెట్టు 50 కార్డుల రూ 1/- మూడు రోజులలో హిందీ నేర్చుకొనేందుకు తగిన "పెర్ 5 హిందీ టీచరు" పుస్తకముకూడా మా వద్ద దొరుకుతుంది వెల రూ 3/-

Indian Book Stores, (A P M.)
Azad Nagar, AMRITSAR.

నోటీసు

ఇందు మూలముగా ఎల్లర

కున్ను తెలియజేయునది యేమనగా, రవుతులపూడి కొపురస్తుడు మూలా వెంకటరమణమ్మ భర్తయైన ముప్పాళ్ల అప్పారావుగారు అను వాయన దుస్సలహాకు దుష్పవాహవాములకుమలోనయి ఆస్తులు, యింటిలోని నిలువసామ్మ, వస్తువులు వగైరా దుర్వినియోగము చేయుచుండుటచే దురస్థిరములపైని అతనికి అధికారములేకుండా కోకినాడ పబుకోర్టులో O. S. 107/48 నెంబరు దావాలో తీర్మానమునుపొందడమైనది. అయినను అతడు పూర్వపు చర్యలు మానలేదు. అతనివలన యితరులు దొట్టి వ్రాతి మూలములుగాని పత్రములు వగైరాగాని వ్రాయించుకొన్నను చెల్లకేరవు. ఆ స్తులను వెండుచేయ నేరవని తెలియపరచడమైనది.

ముప్పాళ్ల వెంకటరమణమ్మవ్రాలు
రావు రంగారావు వ్రాలు

రవుతులపూడి, పెద్దాపురం తాలూకా తూర్పుగోదావరిజిల్లా ది 6-9-1951.

బహిష్టు

ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచిపోయినా, 'మంబికి రేచని'ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా బహిష్టు అవవచ్చును అమోఘంగా పని చేస్తుంది. కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము గవర్నమెంటు రిజిస్టర్డ్. గ్యారంటీ రు 6-0-0

"దంపత్-సుఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది. నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది. రు. 6-0-0 తాత్కాలిక గుణమిచ్చేది రు. 3-0-0.

వి. పి. ఇచ్చు 14 అణాలు ప్రత్యేకం

శక్తి "మదన విలాస్ రసాయన్" నిర్వీర్యతను, నరాల దౌర్బల్యం, శక్తి హీనత, మందగొట్టుతనం మున్నగు వాటిని అత్యద్భుతంగా పారదోలుతుంది. 75 జాబులు ఉపయోగిస్తేచాలు, దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు 3-0-0.

KAVIRAJ C. KABYATIRTHA
70, cornwallis street, Calcutta-6.

కర్ణాటక కాంగ్రెసు నాయకుల వైఖరి

హిందూపురం కాంగ్రెసునిరసన

హిందూపురం, అక్టోబరు 2: హిందూపురం పట్టణకాంగ్రెసు సంఘం వారు సెప్టెంబరు 30 వ తేదీ కె. ఆర్. సర్కారుగారి అధ్యక్షతన సమావేశమై కర్ణాటక నాయకులు నిజలింగప్ప మల్లికేరిగారలు ఆంధ్రరాష్ట్రంలో మడకశిర తాలూకాను ఆలూరు, ఆదోనీ రాయదుర్గంతాలూకాలను చేర్చకూడదని చేసిన ప్రకటనలను, నిరసించారు.

తెలుగే భాషగాయున్న కోలారు జిల్లాను, పావగడ తాలూకాను కూడ ఆంధ్రరాష్ట్రములోనే చేర్చవలసియున్నను, అట్టి కోరికను కోరియుండని ఆంధ్రుల వైఖరిని కర్ణాటకులు మెచ్చుకోవలసి యున్నప్పుడు, అట్టి అర్థరహిత ప్రకటనలు చేస్తూండడం చాలా శోచనీయమని తీర్మానంలో తెలిపారు

రాయలసీమ పంచాయితీ బోర్డు సభ్యులు అధ్యక్షుల వైఖరి

మదరాసు, అక్టోబరు 1 ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్య యడల తమ వైఖరిని విస్పష్టంగా తెలిపేందుకు రాయలసీమ, నెలూరు జిల్లాల పంచాయితీ బోర్డుల సభ్యుల అధ్యక్షుల సమావేశం శ్రీ కోటిరెడ్డి యం. యల్. ఏ. గారి అధ్యక్షతన సెప్టెంబరు 29 వ తేదిని మధ్యాహ్నము 3-30 గంటలకు పెమోరియల్ హాలులో జరిగింది.

ఈ క్రింది తీర్మానము సభివారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

రాయలసీమ నెలూరుజిల్లాల పంచాయితీబోర్డు సభ్యులు అధ్యక్షులుగల ఈ సమావేశంవారు మదరాసుమీద తెలుగువారికి గల హక్కులను యే మాత్రం తరదులుకొనవిల్లేదనే అభిప్రాయం కలిగియున్నారని, మదరాసు కెంగల్పట్టు జిల్లాలోని ఆంధ్ర ప్రాంతాలను లేని ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు తాము విముఖులమని తెలుపుతునూ తీర్మానించారు. రాష్ట్రాల విభజన భాషా సిద్ధాంతముపై గాక మరే పద్ధతినిగాని తొందరపడి చేయరాదని అన్ని రాష్ట్రాల విభజన ఒకేమారు జరగాలనే అభిప్రాయం సభివారు తీర్మానంలో వెల్లడించారు. రాష్ట్ర నిర్మాణానికి రాజకీయంగా పద్ధతి తెచ్చేందుకు ఉపవాస ప్రతాలు పూనడం తగనిపని యనియు, ప్రజలుగాని ప్రభుత్వంగాని అట్టివాటిని లక్ష్యం చేయరాదని కూడా అభిప్రాయం తెలిపారు.

మదరాసుమీద ఆంధ్రుల హక్కులను వదులుకు నేట్టు చేయటానికి నాయకులు యింతవరకు చేస్తున్న ప్రయత్నములన్నిటిని శ్రీ కోటిరెడ్డిగారు వివరించి రాయలసీమ నెల్లూరు జిల్లాల అభ్యున్నతికి భంగం వాటిల్లకుండా నుండవలెనంటే మదరాసుతో కూడిన ఆంధ్ర రాష్ట్ర మే విధిగా యేర్పడాలని యీ తమ వైఖరి అధికారులకు విస్పష్టము చేయుట అవసరమని చెప్పారు.

మరికొందరు ఉపన్యాసకులు యీ వైఖరినే బలపరచినమీదట రాయలసీమ మహాసభ కార్యదర్శి శ్రీ జ. త్రివాసరెడ్డిగారు వందనములు సమర్పించుటతో సభ ముగిసింది.

'ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి జె. వి. పి. నివేదిక ఆధారం కారాదు'

కర్నూలు, అక్టోబరు 4: జె. వి. పి. నివేదిక ఆధారంగా ఆంధ్రరాష్ట్ర విభజన జరుగటం ఎంతమాత్రం కూడదనే అభిప్రాయాన్ని నేడిక్కడ సమావేశమైన జిల్లా పత్రికా రచయితలు వెల్లడించారు. హైదరాబాదును భాషా ప్రయుక్తంగా విడగొట్టాలనీ, మద్రాసును ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచాలనీ కూడా తమ తీర్మానాలలో పేర్కొన్నారు.

ఈ జిల్లాలోని మిగిలిన డిటెన్యూలందరూ విడుదల అయినా కూడా యింకా జైలులోనే వున్న కర్నూలు పత్రికా రచయిత పి. హనుమంతరావుగారిని వెంట నే విడుదలచేయమని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు. ప్రస్తుతం పార్లమెంటు దర్శిస్తున్న పత్రికల బిల్లును గూర్చి దక్షిణ భారతి పత్రికా రచయితల సమాఖ్యవారు వెల్లడించిన అభిప్రాయాలను బలపరిచారు.

హైద్రాబాదులో సమూనా ఎన్నికలు

సికిందరాబాదు, అక్టోబర్ 8: కరీంనగరు కొమురులో, సిద్దిపేట, కొడిమ్యాల్ గ్రామాల్లోనూ శుక్రవారిగా నిన్నటిరోజున సమూనా ఎన్నికలు జరిగాయి. కొజర్లు—ముఖ్యంగా గ్రామసీమలనుంచి వచ్చినవారుచాలా ఉత్సాహం కనబరిచారు. దామాషాను గంటకు 50 కోట్లు పడిశాయి. హైదరాబాదు హోంమంత్రి, ప్రధాన ఎన్నికాధికారి—ఇద్దరూకూడా ఈ అన్ని చోట్లకూ వెళ్లి, ఎన్నికలను స్వయంగా తిలకించారు

8 మంది కార్మికులకు డిటెన్షన్

సికిందరాబాదు, సెప్టెంబరు 30: ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం మేరకు ఇవాళ 8 మంది కార్మికులను కరంగల్లు తెయిలులో నిర్బంధించి వుంచారు పిరిలో కొందరు రైల్వే ఉద్యోగులున్నారు. తెలంగాణా కమ్యూనిస్టులలో పిరికి సంబంధ సాహచర్యాలున్నట్లు అనుమానింపబడింది తెలంగాణా కమ్యూనిస్టులకు సహాయాలు చేరవేసే పనికూడా వీరు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

మానుకోట తాలూకాలో దుండగుల చర్యలు

ఒకని హత్య: మూడు యిండ్లు లూటీ

మానుకోట, సెప్టెంబరు 28: నిన్న రాత్రి సుమారు 10 గంటలప్పుడు యిక్కడకు సమీపాన వున్న రాజనోలు గ్రామముపై దుండగులు దాడి చేసి గ్రామపట్వారి పేరంబూరు వరదయ్యను గొడ్డలితోనరికి చంపివేశారు. వరదయ్యగారి యింటితో పాటుగా సూరంపుల్లయ్య, కలకోట సుందర రామయ్యగార్ల యిండ్లనుకూడా దోచుకొని వెళ్లారు. ఎంత ఆస్తి నష్టమైనదీ యింకా వివరాలు తెలియలేదు. దుండగులు 100 మంది దాకా వున్నారట.

డోర్నకల్లుకు 4 మైళ్లి దూరాన వున్న వెన్నవెరం గ్రామంపై 27 రాత్రి దుండగులు దాడిజరిపి కొమేపల్లి అప్పన్న అనే రైతును కొట్టి అతని యింటిని కొల్లగొట్టారు 50 తులముల బంగారము, దుర్వేల నగను, 6 బస్తాల వస్తు దుండగులు దోచుకొన్నారు. అదే గ్రామంలోని రైతులు కోదండపాణిగారి యింటిపై బడి 30 తులాల బంగారం దోచుకున్నారట; 28 నాటి రాత్రి నూకల రామచంద్రారెడ్డి, దేశముఖుగారి తాలూకు మూడు పుట్ల పెరుశనగకాయలను కనుముదూరు ప్రాంతంలో దుండగులు కొల్లగొట్టారు. అదేరాత్రి వంగా బాలయ్యగారి తాలూకు ఒక పుట్టి పెరుశనగకాయలను కూడా పొలంలో వుండగా లూటీ చేసినట్లు తెలుస్తున్నది. (స్వ. వి)

20 వేలు ఖరీదుచేసే నగల దోపిడీ

హైదరాబాదు, అక్టోబరు 8: కడచిన నెల 27 వ తేదీవాడు మహబూబాబాదు తాలూకాలోని వెన్నారం అనే ఊరిమీద 60 మంది సాయుధ దుండగులు విరుచుకుపడి, మొత్తంమీద ఎలాగైతే నేమి 20 వేల రూ. ల విండిబంగారు సొత్తులు అపహరించుకు పోయినట్లు అధికార పూర్వకంగా తెలిసింది. దుండగులు ఇప్పన్ని అనే ఒక సంపన్న రైతును, మాలీపటేల్ గుమాస్తానూ చితికదన్ని పిమ్మట యిండ్లు లూటీచేశారట. ఇదే తాలూకా గుమదూరుకు చెందిన ఒకతని తాలూకు వేరుసెనగ - సుమారు 500 రూ. విలువచేసేది - ఉంటే దానిని 28 వ తేదీవాడు దుండగులు కొల్లిపోయారు

లేనిపోని వార్తలు : ప్రభుత్వ ఖండన

సికిందరాబాదు, సెప్టెంబరు 30: ఈ నెల 22వ తేదీవాడు అరెస్టయిన హైదరాబాదు విద్యార్థి యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. హెచ్. రాజేశ్వరరావుగారి యొక్క, లేడీ యూనియన్ కార్యకర్త వి. శ్రీధరరావుగారి యొక్క, అరెస్టే తెలియడం లేదంటూ కొన్ని పత్రికల్లో వెలువడిన వార్తలను ఖండిస్తూ, అరెస్టయిన ఆ వ్యక్తులిద్దరూ మేజస్ట్రేటుగారి అనుమతితో పోలీసు కస్టడీలో ఉంచబడియున్నట్లు ఒక పత్రికా ప్రకటనద్వారా ప్రభుత్వంవారు తెలియజేశారు. సదరు వ్యక్తులు సుప్రసిద్ధ కమ్యూనిస్టులనీ, ఒకానొక కమ్యూనిస్టుల రహస్య స్థావరంలో ఇంకా కొందరితో హాటుగా పిరి అరెస్టు జరిగిందనీ, అరెస్టు చేసిన సమయంలో పిరి వద్ద కొంత కమ్యూనిస్టు సారస్వతమూ, ఇంకా ఇతర సామగ్రీ దొరికాయనీ కూడా వారు తెలియజేశారు.

యన్. యస్. ఆర్. ఉద్యోగులకు చౌకధాన్య సౌకర్యాలు

సికిందరాబాదు, సెప్టెంబరు 29: ఇండియా కరెన్సీలో, కేంద్రపభేద నిర్ణాయక సంఘంవారి చేతన ప్రమాణాలను అంగీకరించిన తర్వాతకూడా యన్. యస్. ఆర్. ఉద్యోగులకు యథాప్రకారం ఉచిత ధాన్య సౌకర్యాలు ఉంటాయని రైల్వే బోర్డువారు యన్. యస్. రైల్వే అధికార వర్గానికి తెలియజేశారు.

యన్. యస్. రైల్వే ఉద్యోగుల యూనియన్ వారి కోరిక మేరకు ఈ నిర్ణయం జరిగింది.

యన్ యస్. రైల్వే ఉద్యోగులకు ఆప్షన్ ఫారాలు ఇస్తున్నారు. వారు కొత్త పేతన ప్రమాణాలకైనా ఒప్పుకోవచ్చు; లేదా ఇప్పుడున్న పే చాలు వనవచ్చు. వారి యిష్టం. నిర్బంధంలేదు. దాదాపు 22 వేలమంది యీ ఆప్షన్ ఫారాలు పూర్తిచేసి, సరంబరు 15-వ తేదీలోపల రైల్వే బోర్డువారికి పంపుకోవాలి.

యన్. యస్. రైల్వే విలీనం

హైదరాబాదు, అక్టోబరు 8:- నిజాంస్టేట్ రైల్వేను జి. ఐ పి. రైల్వేలో విలీనం చేయడానికి ప్లానులు సిద్ధమవుతున్నాయనీ, ఈనెల 9-వ తేదీవాడు జరగనున్న రైల్వేబోర్డు సమావేశంలో ఆపని పూర్తి అయిపోతుందనీ నమ్మకంగా తెలుస్తున్నది. జనవరి మే నేజరు పదవి అసలు రద్దయిపోయి, ఆయన సాధే సంధానోద్యోగి అంటూ ఒక శేర్వదుతాడట. రెండు రైల్వేలలోనూ అనుభవంగల ఒక ఉద్యోగిని ఈ పదవికి నియమిస్తారట.

ఇంకొక అయిదేండ్లపాటైనా యన్ యస్ రైల్వే ఉనికిని నిలుపుదామనే ప్రతిపాదనకూడా ఒకటున్నట్టు తెలుస్తున్నది. యు. పి. ఐ.

వేంకటేశ్వర ఆలయంలో తమిళ ప్రబంధ పఠనం

తిరుపతి దేవస్థానం కమిటీ నిర్ణయం

తిరుపతి, అక్టోబరు 1: కొత్తసభ్యులకు చోటిచ్చి త్వరలో వైదొలగిపోనున్న తిరుపతి తిరుమల దేవస్థానం కమిటీసభ్యులు మొన్న మధ్యాహ్నం కె. వెంకటస్వామినాయుడుగారి అధ్యక్షతన్న సమావేశమైనారు.

దేవాలయంలో తమిళ ప్రబంధ పఠనకు యింకా కొందరిని నియోగించాలని చిన్నజీరస్వామి పెట్టిన అర్జీపై సమావేశంలో తీవ్ర చర్చ జరిగింది. ఇందునిమిత్తం మరికొందరిని నియోగించే అధికారం తనకుకున్నదని చిన్నజీరస్వామి వాదించాడు. ఈ అధికారం యీయనకు లేదని, అధ్యాపకపదవాన్ని బాగుపరచాలంటే కమిషనర్ మరికొందరిని నియోగించాలని పి. కె విజయరాఘవాచారిగారు దేవస్థానం తిరస్కరించారు.

ప్రస్తుతానికి యీ బ్రహ్మోత్సవాల సమయంలో, చిన్నజీరస్వామి, కమిషనర్‌ను సంప్రదించి, మరి అదుసరిని నియోగించాలని, మధ్యేమార్గంగా దేవస్థానం కమిటీవారు నిర్ణయించారు.

శ్రీ వేంకటేశ్వర స్వామికొనుకగా భక్తులుపంపిన మనియార్డర్లు దేవస్థానం వారికి గాక, అక్రమంగా యితరులకు బట్వాడా అయినందున, పోస్టల్ శాఖవారు చెల్లించే పరిహారం మొత్తం దేవస్థానంవారికి యిప్పించాలని, మనియార్డర్లు పంపిన భక్తులకు వాపసు చేయవలదని కమిషనర్, పోస్టల్ సూపరింటెండెంటుకు వ్రాసిన లేఖను దేవస్థానం కమిటీవారు బలపర్చారు.

కొన్ని వేల రూ ల మొత్తంవరకూ ఉంటే యీ మనియార్డర్ల అక్రమ బట్వాడాలు బయటపడడం పోలీసు దర్యాప్తు జరుగుతుండడం ఆంధ్రపత్రిక పాఠకులకు విదితే. త్వరలో కేసు జరుగవచ్చునని తెలుస్తున్నది. స్వ. వి.

కోర్టుకు హాజరుకాని సబిన్స్పెక్టరు

తిరుపతి మేజిస్ట్రీటుకోర్టువారి జరిమానా

తిరుపతి, సెప్టెంబరు 25: ఒక కేసులో సాక్షిగావున్న పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరు పి. ఎస్. మోహనరంగయ్య, కోర్టులో హాజరుకాగలనని రు. 50/- ధరావతు కట్టివుండికూడా, హాజరుకావలసిన తేదిన కోర్టుకు రానందుకు అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రీటు ఎం. రఘునాథరావుగారు క్రి. ప్రొ. కోడ్ 514 వనుసరించి రు. 10/- లు జరిమానా విధించారు. సబ్‌యిన్‌స్పెక్టరు తాను కోర్టుకు హాజరుకావందుకు పశ్చాత్తాపాన్ని ప్రకటించగా, ధరావతు సొమ్ములోనుండి 40/- మాత్రం తిరిగి అతనికి యిచ్చివేయవచ్చునని తీర్పుచెప్పారు. తెయిల్ దరఖాస్తులు తిరుచు వ్రాయించే పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరుకే యీ ధరావతుల్లో వున్న విషయం ఎట్టిదో తెలియడంలేనూ, అది తెలుసుకోకుండానే అందుపై సంతకం పెట్టామని సబ్ యిన్ స్పెక్టరు అన్నాకూడానూ నమ్మశక్యంకాదని మేజిస్ట్రీటుగారు అన్నారు. ఇక్కడ కోర్టులో తాను హాజరుకావలసిన రోజునే నందలూరు కోర్టులోకూడా హాజరుకావలసి వచ్చిందని సబ్‌యిన్‌స్పెక్టరు అన్నది నిజమైవుండదని ఏర్పడ్డించిన బాబతు అనికూడా మేజిస్ట్రీటు అన్నారు. అన్ని పార్టలో ఏ ఒక్కసారీ సబ్‌యిన్‌స్పెక్టరు కోర్టుకు హాజరుకావలేదని రికార్డువల్ల నే విదితమౌతున్నదనీ, కోర్టుకు హాజరయ్యే విషయంలో యీ సబ్‌యిన్‌స్పెక్టరు ప్రదర్శించిన వైఖరి ఎంత మాత్రమూ సంతృప్తికరంగా లేదని మేజిస్ట్రీటు విమర్శించారు. (స్వ. వి.)

అదనపు ధాన్యానికి హైద్రాబాదు అభ్యర్థన

ఢిల్లీకి కార్యదర్శి ప్రయాణం

సికిందరాబాదు, అక్టోబరు 4: హైదరాబాదుకు మరిన్ని ఆహారధాన్యాలు అడుగడానికై సంస్థాన సరఫరాల శాఖకార్యదర్శి జహీర్ అహ్మద్ గారు ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

ఇప్పుడిస్తున్న రేషనుపున్నుల రేషనుకు ఢోకాలేకుండా మళ్ళీ స్థానిక సేకరణ ప్రారంభమయ్యేదాకా అంటే డిసెంబరుదాకా సాగించికొని రావడానికి హైదరాబాదుకు ఇంకా 14000 టన్నులు బియ్యంకావాలి. తక్షణావసరం తీర్చడం నిమిత్తం అవసరపడ్డగా, మధ్యప్రదేశ్ ప్రభుత్వంవారు ఈ వారం హైదరాబాదుకు 2 వేల టన్నులబియ్యం పంపుతున్నారు.

22 గూడ్సు వాగన్ల బోల్తా

సికిందరాబాదు, అక్టోబరు 5: పూర్ణానుంచి జాల్నాకు వెళ్లుతూవుండిన ఒక గూడ్సు రైలు బండి తాలూకు 22 వాగన్లు నిన్న మధ్యాహ్నం పట్టాలు తప్పి బోల్తాపడిపోయి సరాసరి రైళ్ళ రాకపోకలకు అవరోధం కల్పించిందని యివాళ ఒకపత్రికా ప్రకటన వెలువడింది. మన్మద్ రోడ్డు, పైలీ స్టేషన్లమధ్య ఈ ప్రమాదం జరిగింది. ఇవాళ అర్ధరాత్రివరకే సరాసరి రైళ్ళ రాకపోకలకు అవకాశం ఏర్పడవచ్చునని తెలుస్తున్నది.

పోలీసుగస్తీ దళంపై కమ్యూనిస్టు కాల్పులు

కాని ఎవరికీ అపాయంలేదు

సికిందరాబాదు, అక్టోబరు 1: సెప్టెంబరు 29 వ తేదీవాడు నల్లగొండ జిల్లా నాగారం గ్రామంలో ఒకానొక పోలీసు గస్తీదళంపై కమ్యూనిస్టులుగా అనుమానితులైన ఇద్దరు వ్యక్తులు, తుపాకీ కాల్పులు గావించినట్లు ఇక్కడికి వర్తమానం వచ్చింది అయితే, ఎవరికీ దెబ్బలు తగలలేదట. వెంటనే పోలీసులు వారిమీదికి లంకించుకొని పోయేవరికి తుపాకులు కాల్చిన ఆనుమగధీరులిద్దరూ ఆపక్కనే వున్న అడవులలోనికి గభీమని జారుకొని మాయమై పోయారట.

అదేరోజు రాత్రి ఇంకొకదుండగుల జట్టు (అందులో ఇద్దరు ఆడవారు కూడా వున్నారు) దారుణమైన ఆయుధాలుధరించి కరీంనగరు జిల్లా రామాయపల్లిలోని సంపన్నుడైన ఒక గ్రామస్థుని యింటిలో జొరబడి ఆహారధాన్యాలూ, గుడ్డలూ లూటీ చేశారు. లూటీచేసి, వారు చల్లగా జారుకొని పోతుండగా అగ్నిహస్తు సేవకుల్లో ఒకడు ఆజట్టులోని ఒకనిని కాల్చి చంపాడు.

విద్యాశాఖ ఉద్యోగుల మీద రజ్యేఫిర్యాదు

22-వ తేదీకి విచారణ వాయిదా

సికిందరాబాదు, అక్టోబరు 4:— విద్యాశాఖ సుంత్రి మీదా, తదితర ఉద్యోగుల మీదా కాళింగరజ్వే చేసిన ఫిర్యాదుకేసువిచారణను హైద్రాబాదు హైకోర్టువారు యీనెల 22-వ తేదీకి వాయిదా వేశారు. ఇవాళ యీ కేసు విచారణ ఎత్తుకోగానే, మాజీ విద్యాశాఖాధికారి ప్రభృతుల తిరస్కారతాను హాజరుకావచ్చునో లేదో తేల్చుకోవడానికి వీలుగా విచారణ వాయిదా వేయమని అడ్వొకేట్ జనరల్ గారు కోరారు ఇవాళ కోర్టుకు హాజరుకావలసిందిగా కోర్టువారు వారికి ఇదివరకే సమన్లు జారీచేశారు. మాజీ విద్యామంత్రి శోండీరాజ్ గారు ఖర్దువహాజరు కాలేదుగాని, అడ్వొకేట్ జనరల్ గారే ఆయనకు ప్రాతినిధ్యం వహించారు

హైద్రాబాదు కార్మికులకు గృహవసతి

సికింద్రాబాదు, అక్టోబర్ 4:— సంస్థానంలో పారిశ్రామిక కార్మికులకు గృహవసతి కల్పించే నిమిత్తమై యీ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపుగా నేవెయ్యియిండ్లు కట్టించడమువుతుందని హైదరాబాదు కార్మికమంత్రి వి. బి. రాజుగారు ఇవాళ ఇక్కడ ఒక పత్రికా ప్రతినిధులసమావేశంలో వెల్లడించారు.

ఈ గృహనిర్మాణ విధికి ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు 20 లక్షలరుదాకా ఆవ్వపెట్టడానికి భారత ప్రభుత్వం వారు సమ్మతించారు అనికూడా ఆయన చెప్పారు.

డెప్యూటీకలెక్టరు సస్పెన్షన్

సికిందరాబాదు, సెప్టెంబరు 30:- డెప్యూటు డెప్యూటీ కలెక్టరును ప్రభుత్వంవారు సస్పెండుచేశారు. ఈ సస్పెన్షన్ తక్షణం అమల్లోకివస్తుంది. ఏవోకొన్ని అవినీతిదర్యాప్తులకై ఆయనపై విచారణ కూడా యేర్పాటుచేయడమయింది

మానుకోటలో దొంగతనం

మానుకోట, సెప్టెంబరు 27: రాత్రి మహమ్మద్ ఇబ్రహీంగారి యింటిలో దొంగలుపడి 8 తులాల బంగారము, 20 తులాల వెండి బాబాపుడు, 500/- విలువచేసే వస్తువులు అపహరించారు. అదేరాత్రి శేఖుచిక్కాగారి యింట కూడా దొంగలుపడి కొంత యిత్తడి సామాను, వస్త్రాలు దొంగలించినట్లు తెలుస్తున్నది. పోలీసు దర్యాప్తులు సాగుతున్నాయి. (స్వ. వి.)

వరంగల్లు జేబుదొంగకు 2 నెలల కఠినశిక్ష

వరంగల్లు, సెప్టెంబరు 30: స్థానిక ప్రభాకర టాకీసులో జేబు దొంగతనాలు చేసినట్లు కొమురెల్లి అను వతని పై పోలీసులు పెట్టిన కేసును విచారించి కోర్టువారు ముద్దాయికి 2 నెలల కఠినశిక్ష విధించారు.

మొన్న రాత్రి పోలీసు యిన్‌స్పెక్టరు అప్పారావుగారు గస్తీ తిరుగుతూ దొంగల మురాకు చెందినవారనే అనుమానంపై 6 గురిని అరెస్టు చేశారు ఇటీవల అబ్దుల్ అనువతను తన యింటికి ఎవరో నలుగురు అర్ధరాత్రివేళ తుపాకి చూపి, డబ్బు తెమ్మని నిర్బంధించినట్లు ఫిర్యాదు చేశారు. ఆ కారణంగా నగరంలో గస్తీ ఏర్పాట్లు జరిగాయి

కొత్తగూడెం సబ్ డివిజన్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల కేంద్రాలు

కొత్తగూడెం, సెప్టెంబరు 27: పంచాయతీ ఇన్‌స్పెక్టరు రామానుజస్వామిగారు దిగువ గ్రామాలను గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే కేంద్రాలుగా ప్రకటించారు ఎల్లవాదు తాలూకాలో కుతీ నగర్, పాపకోలు, మాల్కాపూరు, బయ్యారం.

బూర్గంపాడు తాలూకాలో:-మారుసుర్, బూర్గంపాడు, వాగిసేవిపూర్.

పాల్వంచ తాలూకాలో:పాల్వంచ, అశ్వారావుపేట, దమ్మపేట, వాగపల్లి ఎనుకూరు, పాట్టివారిగూడెం, చంద్రగొండి వామి సేవన్లు అక్టోబరు 5 వరకు తీసుకొంటారు. ఎన్నికలు అక్టోబరు 15 నుండి 22 వరకు జరుగుతవి. పై గ్రామాలలో భూమి శిస్తులో 15% సబ్సిడీగా యిస్తారని తెలుస్తున్నది.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి స్వాధికార ప్రతిపత్తి

అధ్యాపకుల తీర్మానం

హైదరాబాదు, సెప్టెంబరు 30: ప్రజాహితమైన అన్ని కార్యాల్లోనూ ప్రత్యేకంగా పాల్గొనే అవకాశం మనకు ఉండవలేనని ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకులందరూ యీవాళ ఒక సభజరిపి వెల్లడించారు. ఈ సభకు డాక్టరు వెంకటాచారిగారు అధ్యక్షతవహించారు. సెనెటును పరోక్షన్నతమైన పరిపాలక సంస్థగా చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సంపూర్ణ స్వాధికార ప్రతిపత్తిని యివ్వవలెనికూడా పదకు అ

నేడు మీరు మెక్లీన్‌తో పళ్లు తోముకున్నారా?

నిశ్చయంగా! అది నిశ్చయం—రెండుసార్లు మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టుతో పళ్లు తోముకుంటుంది. అదెంత ఎంతెత్తెగా, రమ్యంగా ఉన్నదో చూడండి! మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టు మీకు మాత్రం అట్టి కళకళలాడే దిగువవ్యక్తి ముఖాంబరలి పెరిపే దంత రోగాలు, పరిమళరహితమైనస్వాసన నమస్కారగుడు. మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టులో కలిసిన పాళ్లలో జాగ్రత్తగా మమ్మిళిత మొనర్చబడిన అనేక పదార్థాల కారణంగా నోటిలో బయలు దేరే కాలికరమైన అమ్లాలను విరిచివేసి, దంతక్షయాన్ని నివారించి, పళ్లను నిగనిగలాడునట్లు ఉంచుతాయి. అవి పసుపుపచ్చ ఏకకాలంలో నమస్కరుస్తాయి. మీపళ్లకు సర్వోత్కృష్టమైన టూత్ పేస్టునే కావాలి కనుక వేడుకుంటే మెక్లీన్స్‌కో పళ్లతోముకోడం ప్రారంభించండి.

"పళ్లపై... మీ మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టు అద్భుతవిధాలా ప్రభావమైనది."

నేడే మెక్లీన్స్‌ను కొనండి!

MTT 2 TEL.

స్వాధీన నిదానకు నీకి క్రాయండి :— జి. యస్. హెరిసన్, సన్ అండ్ కోస్ (ఇండియా) లిమిటెడ్, పహాలక్ష్మి ఆలయమునకు ఎదురుగా, వాల్టెక్ రోడ్, బొంబాయి 28.

పేరుపొందుటకు ముఖ్యమైన కారణములు

డీసెల్ కూపరు ఇంజనులు

కొలతక్కువ ఖర్చులో చక్కగా పనిచేయుట

- శీఘ్రమైన కోల్డ్ స్టార్టింగ్
- బలమైన పెద్ద నిర్మాణము
- అతుకైన పనికి అనుకూలమైన "మెకనైట్" ఇనుప పోత
- నాలుగుస్ట్రోకులు మాత్రమే నడిచే "ఎకానమీ ఇంజన్"
- పోర్టెడ్ హెడ్ లూబ్రికేషన్
- అన్ని పార్టులు అందు బాటులో ఉండుట.



హారిజాంటల్ మరియు వర్టికల్ ఇంజనులుదొరకును.
సైజులు : 5 బ్రేకు హార్సుపవరు మొదలు 64 బ్రేకు హార్సు పవరువరకు. రెండేసి వన్నలు చేయబడును.
ఇతర రకములు: 118 మొదలు 258 బ్రేకు హార్సుపవరు వరకు ఆర్డరు ప్రకారము నిర్మింప బడును.

కూపర్ ఇంజనీరింగ్ లిమిటెడ్
సతారా రోడ్డు, సతారా డిస్ట్రిక్టు

"వాల్చందు గ్రూపు" పరిశ్రమ

SISTA S-CE-50- Telugu

ఏజంట్లు: మ. కర్షల్ సన్సు అండ్ కో. (ఇండియా) లిమిటెడ్. సెకండ్ లైన్ బీచ్, మద్రాసు

జామ్-బక్
Zam-Buk
చర్మ వ్యాధులను మాడపట్టు వ్యాధులను

జామ్-బక్ చర్మాన్ని నిర్మలంగా, ఆరోగ్యవంతంగా చేస్తుంది.

ఎంత త్వరగా ఉపశమింపజేసి, నివారిస్తుందో చూడండి

జామ్-బక్ మూలికలతో తయారైన మలామా దీనిలో ఉన్న ఔషధప్రాయమైన, యాంటిసెప్టిక్ లక్షణాలు గల అమూల్యమైన తైలాలు వ్యాధిగస్త చర్మభాగం అడుగు పొరలలోనికి ఇంకుతాయి. మంటను, పుండును జామ్-బక్ మాన్పుతుంది. వ్యాధికి కారణమైన, ప్రమాదకరమైన సూక్ష్మక్రిములను జామ్-బక్ సంహరిస్తుంది. జామ్-బక్ వాపులను మాన్పి, వ్యాధివ్యాప్తికి కారణమైన రక్తాన్ని నివారిస్తుంది. జామ్-బక్ చర్మాన్ని పరిశుభ్రమైనదిగా, మృదువుగా నివారిస్తుంది. కనుక చర్మం తిరిగి తన్యంగా, మృదువుగా, ఆరోగ్యవంతంగా ఏర్పడుతుంది. చర్మవ్యాధులు, గాయాలు, పుండ్లు, కత్తిగాట్లు, పగుళ్లు, కాలినపుండ్లు బొబ్బలు, క్రిమికాట్లు, ఎగ్జిమా, మూలశంక, కాలి ఒడుపడు పుండ్లకు ప్రపంచంఅంతటా జామ్-బక్‌ను వాడుతున్నారు

జంతువులందైన కొప్పు చేరలేదని హామీ కలదు.

జామ్-బక్—చర్మవ్యాధులకు జగద్విఖ్యాతమైన ఉత్తమ మలామా

రాష్ట్ర అసెంబ్లీకి, ప్రజాప్రతినిధుల సభకూ ఆంధ్రకాంగ్రెస్ అభ్యర్థులు

చెన్నపట్నం, అక్టోబరు 5. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం ఈ రాత్రికి కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను నికరంచేసి రేపు ఎన్నికైన అభ్యర్థులకు పేరుపేరునా తెలుపుతారు.

ఇంతవరకు జరిగిన చర్చల ప్రకారం పరిస్థితులు విచారించగా ఈ నియోజకవర్గాలలో ఈ క్రింద చెప్పిన అభ్యర్థులను నిశ్చయం చేయదలచినట్లు తేలుతోంది. అభ్యర్థుల పూర్వులకు అవకాశం వున్నది.

పార్లమెంటుకు యీ అభ్యర్థులను పెట్టారనుకుంటున్నారు.

పాలపట్నం :- కొక్కంటి రామమూర్తి.
శ్రీకాకుళం :- పి. యల్. యన్. రాజు.
పార్వతీపురం : గోవిందస్వామి.
విజయనగరం : మరుమంచి పిరభద్రస్వామి.
విశాఖపట్నం :- వి. వి. గిరి.
కాకినాడ :- ఎం. తిరుమలరావు.
రాజమహేంద్రవరం :- శ్రీమతి దుర్గాబాయి.
ఏలూరు :- శ్రీమతి అమ్మన్నరాజా.
బందరు :- జాతీ పట్టాభి.
గుడివాడ :- దుగ్గిరాల బలరామకృష్ణయ్య.
విజయవాడ : శ్రీమతి రాజ్యంలక్ష్మి.
తెనాలి :- కొత్త రఘురామయ్య.
నర్సారావుపేట :- యస్. అంజనేయులు రెడ్డి.
నెల్లూరు : వంగల్లు కోదండరామరెడ్డి.
నందిగామ :- మూరా రామిరెడ్డి.
కర్నూలు :- పోలాహార్వి సీతారామరెడ్డి.
పెనుగొండ :- కల్లూరి సుబ్బారావు
కడప :- పి. బసి రెడ్డి.
తిరుపతి :- అనంతశయనం అయ్యంగార్.

అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ విధంగా నిశ్చయాలు చేస్తున్నారని అనుకుంటున్నారు.

శ్రీకాకుళం

పాలూరు :- అల్లుఎరుకు నాయుడు.
టీపురుపల్లి - పెద్దింటి రామస్వామి.
బొబ్బిలి :- కోటగిరి సీతారామస్వామి.
పార్వతీపురం :- పరుపాంరాజు.
శ్రీకాకుళం :- తిమ్మసేని పాపారావు.
హుంజరం :- పైడి నరసింహ అప్పారావు.
పాలకొండ :- పాలవలస సంగం నాయుడు.
నర్సన్నపేట :- జిల్లా సింహులు.
టెక్కలి :- కొండి పూర్ణన్న. -
పోంపేట :- గారకల సూర్యనారాయణ.
ఇచ్ఛాపురం :- ఎం. కామేశ్వరరావు.
చిపురుపల్లి షెడ్యూల్ స్థానానికి పోతులగన్నయ్య, శ్రీకాకుళం రిజర్వు స్థానానికి సుత్తివల్లి నారాయణ పాత్రికపట్నం రిజర్వు స్థానానికి పత్రిక బొల్లయ్య దొరలను నిశ్చయం చేస్తున్నారని తెలుస్తోంది.

పాత్రికపట్నం యజ్ఞేశ్వర శాస్త్రి, లుకలాపు లక్ష్మణదాసు గారల మధ్య ఉంది.

విశాఖజిల్లా

విజయనగరం :- గొల్లు అప్పలనాయుడు.
భీమునిపట్నం :- ఘూసపాటి మాధవవర్మ.
అలమండ :- గొర్రెపాటి బుచ్చి అప్పారావు.
కృష్ణంగరపుకోట :- తీగల వెంకటరమణయ్య.
చోడవరం :- భూపతిరాజు సత్యనారాయణరాజు.
నూదుగల :- ఇలపగర్తి సత్యనారాయణ.
విశాఖపట్నం :- కందాళ సర్వేశ్వరశాస్త్రి.
పాడవాడ :- వరసింగరావు.
అనకాపల్లి :- వెంటకోట శ్రీరాములునాయుడు.
ఎలమంచిలి :- మిస్తుల సూర్యనారాయణమూర్తి.
పాయికరావుపేట :- పాగి సీతారామరాజు.
గోలుగొండ :- మత్యాల బబ్బా పాత్రుడు.

తూర్పుగోదావరి

భద్రాచలం :- పత్సవాయి తిరుపతిరాజు.
తుని :- యస్. ఆర్. వి. వి. కృష్ణంరాజు.
పిఠాపురం :- రావు అప్పయ్యారావు
పెద్దాపురం :- తోట రామస్వామి.
బూర్గంపాడు :- మూర్ని నర్సన్న.
రాజమహేంద్రవరం :- డా॥ కె. ఎల్. నరసింహారావు.
కాకినాడ :- కె. దయానందరాజు.
రామచంద్రపురం :- మల్లిపూడి పల్లంరాజు.
అనపర్తి :- పి. సత్యనారాయణరెడ్డి
పామర్రు :- ఎస్. వి. పి. పట్టాభిరామారావు.
అమలాపురం :- కళా వెంకట్రావు.
రాజోలు - ముప్పర్తి వెంకటరత్నం.
తూ॥ గోదావరి షెడ్యూలు స్థానాలకు పాము రామమూర్తి, బోయి భీమన్న, పండు లక్ష్మణస్వామి గారలను, కొండజాతుల స్థానానికి శిరసం బొజ్జదొరగారలను పెట్టదలచారని అనుకుంటున్నారు.

పశ్చిమగోదావరి

ఏలూరు : డా॥ ఎం. రంగయ్య.
తాడేపల్లిగూడెం - శ్రీ మూర్తిరాజు.
ఆలంపురం - తుమ్మలపల్లి భద్రం,
ఉండి - దంతులూరి నారాయణరాజు.
నర్సాపురం - అల్లూరి సత్యం.
తణుకు - చిట్టూరి సుబ్బారావు.
పెనుగొండ - ఎన్. తిరుపతిరాజు.
కొవ్వూరు - అల్లూరి బాపిరెడ్డి.
చింతలపూడి, భీమవరం అభ్యర్థుల పంగతి ఇంకా నలుగుతోంది.
భీమవరం : గంధం వెంకన్నబాబు (లేక) అక్కంశెట్టి ఆదినారాయణుడు.

కృష్ణాజిల్లా

జగ్గయ్యపేట : శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు.
విజయవాడ : శ్రీ మహిళిల్ల చిట్టి.
కంచికచర్ల : కొడాలి వెంకటరత్నం.
తిరువూరు : పేట బాబయ్య,
కంకిపాడు : యం. వెంకటరత్నం.
నూజివీడు : నూకలపిర లక్ష్మణయ్య.
గుడివాడ : వి. సీతా మహాలక్ష్మమ్మ.
కైకలూరు : అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు.
దివి : గొట్టిపాటి బ్రహ్మయ్య.
బందరు : కె. వి. రమణయ్య నాయుడు.

రిజర్వు స్థానాలలో పొకచానికి శ్రీ వేముల హుర్మయ్యగారిని నియమించినట్లు తెలుస్తోంది.

గుంటూరు జిల్లా

రేపల్లె : కల్లూరి చంద్రమౌళి,
అమృతలూరు : బలిజేపల్లి సీతారామయ్య.
తెనాలి : అలపాటి వెంకట్రామయ్య.
వినుకొండ : జి. అనంతరాము కోటయ్య.
పల్నాడు : కాసు బ్రహ్మానందరెడ్డి.
నర్సరావుపేట : వెంగళరెడ్డి, అనే కాసు వేణుగోపాలరెడ్డి.
చెల్లంకొండ : వి. ఆదినారాయణరావు.
చిల్కలూరిపేట : బొల్లినేని నాగయ్య.
నుంగళగిరి : తులాబందుల నాగేశ్వరరావు.
గుంటూరు : మేడూరి నాగేశ్వరరావు.
పత్తిపాడు : చేబ్రోలు రామస్వామిగాని, పి. కోటమ్మగాని.
కొట్ల : మంతెన వెంకట్రావు.
పొన్నూరు : ఆర్. నారాయణ.

నెల్లూరుజిల్లా

నెల్లూరు : ఎ. పి. సుబ్బారెడ్డి.
ఉదయగిరి : బెజవాడ గోపాలరెడ్డి.
గూడూరు : పెళ్ళకూరు గోపాలకృష్ణారెడ్డి.
కోవూరు : కలాల దశరథరామిరెడ్డి.

కర్నూలు జిల్లా

మార్కాపురం : మహబూబ్ బేగ్.
కంభం : పిడతల రంగారెడ్డి.
నంద్యాల : గోపవరం.
రామిరెడ్డి : తిప్పిరేడి వెంకటరెడ్డి.
కోయిలకుంట్ల : వి. వి. సుబ్బారెడ్డి.
డోన్ : కె. వెంకటశెట్టి.
నందికొట్కూరు : బుద్దూరుసుబ్బారెడ్డి.
కర్నూలు : వి. సీతా రామరెడ్డి, షెడ్యూలుస్థానం డి. పంతీవయ్య.

కడపజిల్లా

కడప : కడప కోటిరెడ్డి.
ప్రొద్దుటూరు : కందుల బాలనారాయణరెడ్డి.
జమ్మలమడుగు : కాతిరెడ్డి, పుల్లారెడ్డి.
రాజంపేట : పి. పార్థసారథి.
బద్వేల్ : వి. రామిరెడ్డి. తిప్పిరేడి చిదానందం.
కమలాపురం : ఆర్. నారాయణరెడ్డి.

అనంతపురం జిల్లా

పెనుగొండ : ఎ. చిదంబరరెడ్డి.
మడకశిర : అగిరి నారాయణరావు (లేక) డి. రామశాస్త్రి
కదిరి : కె. వి. పెమారెడ్డి.
ధర్మవరం : గోనుగుంట్ల వెంకటరెడ్డి.
కల్యాణదుర్గం : పైడి లక్ష్మయ్య.
అనంతపురం : నీలం సంజీవరెడ్డి.

చిత్తూరు జిల్లా

చిత్తూరు : వెంగళ్వరాయనాయుడు.
పుత్తూరు : టి. ఎస్. వెంకటసుబ్బారెడ్డి.
మదనపల్లి : ఆర్. రత్నబాయి.
కాళహస్తి : ఎ. బలరామరెడ్డి.
పుంగనూరు :- పట్టుబాబి సుబ్బారావు.
తిరుత్తని : డి. మునిరత్నం నాయుడు (లేక) సుందరవరదులు.
పుత్తూరు : ఆర్. వి. రామకృష్ణంరాజు.
తంబగిరి : కే. ఆదికేశవులునాయుడు (లేక) వి. రాజారెడ్డి.

ఉభయ విశాఖజిల్లాల సోషలిస్టుపార్టీ అభ్యర్థులు

విజయనగరం, అక్టోబరు 8. విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాలలో వి

కిసాన్ మజ్దూర్, సోషలిస్టుపార్టీల పొత్తు

మద్దూరి అన్నపూర్ణయ్యగారి ప్రకటన

పాలకొల్లు, సెప్టెంబరు 28 : ఆంధ్ర సోషలిస్టుపార్టీ పార్లమెంటరీ బోర్డు అధ్యక్షులు మద్దూరి అన్నపూర్ణయ్యగారు యీ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రలో సోషలిస్టుపార్టీకి, కిసాన్ మజ్దూర్ పార్టీకి ఎన్నికలపొత్తు కుదిరిందని సోషలిస్టుపార్టీ అభ్యర్థులు, కిసాన్ మజ్దూర్ పార్టీ అభ్యర్థులకు అవకాశమిచ్చి ఉపసంహరించుకొంటున్నారని, ప్రచారం జరుగుతున్నట్లు మాకు తెలియవచ్చింది. ఇది అసత్య ప్రచారము. ఇంతవరకూ సోషలిస్టు పార్టీకి, కిసాన్ మజ్దూర్ పార్టీకి ఎన్నికపొత్తు కుదరలేదు. ప్రకాశంగారి ఆరోగ్యం కుదటబడగానే, యీ విషయమై సంప్రతింపులు ప్రారంభం కావచ్చు. అవ్వడయినా, ఎదుటిపార్టీ గూడా అలా చేయకుండా, యే ఒక పార్టీ తన అభ్యర్థులను ఉపసంహరించు కోదు. అవసరమైనచోట్ల, ఉభయులు పరస్పర కాంగ్రీకారంతో తమ తమ అభ్యర్థులను ఉపసంహరించుకోవాలి. మామటుకు మేము యోగ్యత, సత్సీలమంగలవారినే అభ్యర్థులుగా పెడతాము. పేరు జాబితా గూడా త్వరలోనే ప్రకటింపబడుతుంది."

ఎన్నికలలో కమ్యూనిస్టుల సహకారాభ్యర్థన అసత్యం

విజయవాడ, అక్టోబర్ 3 : భారత కృషికార్ లోకపార్టీ కార్యదర్శి పి. తిమ్మారెడ్డిగారు ఒక ప్రకటనచేస్తూ, భారత కృషికార్ లోకపార్టీ సభ్యులు కమ్యూనిస్టులతో ఎన్నికల సహకారాన్ని అర్థించినట్లు వెలువడినవార్త నిజం కాదని తెలుపుతున్నారు. 24-9-51 న విజయవాడలో కమ్యూనిస్టుపార్టీ నాయకుడు ఎ. కె. గోపాలక్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, నేను గొతులచన్న, ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ సహకారం కోసం రాయబారాలు జరిపామని తెలిపినట్లు పత్రికలలో ప్రకటింపబడింది. నేనుగాని, అన్నన్నగారుగాని, గోపాలక్ గారితోగాని, వారి పార్టీవారితోగాని ఎన్నడూ రాయబారాలు జరపలేదు. పైగామా పార్టీకి అలాంటి ఉద్దేశ్యంలేదు" అని రెడ్డిగారు తమ ప్రకటనలో తెలియజేశారు.

కడపజిల్లాలో ఎన్నికల కార్యక్రమం

కడప, అక్టోబర్ 2: ఈ జిల్లా కలెక్టరు పి. విశ్వనాథమూర్తిగారు, జిల్లాలోని రెవిన్యూ ఉద్యోగుల బందరిని సమావేశపరచి, రానున్న ఎన్నికల నిర్వహణపద్ధతి గురించి వారికి కొన్ని సూచనలు చేశారు.

కలెక్టరుగారు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, యీ జిల్లాలో ఎన్నికలు, న్యాయంగా నిష్పక్షపాతంగా జరిగేట్లు చూచెదమని చెప్పారు.

యూనియన్ ప్రజాప్రతినిధి సభకు జనవరి 21 న లేదీన, మద్రాసురాష్ట్ర శాసనసభకు ఫిబ్రవరి 25 న లేదీన, యీ జిల్లా అన్ని నియోజకవర్గాల నుండీ ఎన్నికలు జరుగుతాయని తెలియజేశారు.

జిల్లాలో గంజి కేంద్రాలను ప్రారంభించేందుకు ప్రధానమంత్రి సహాయ నిధినుంచి, 8 వేల రూ.లు తమకు అందజేయబడినవని గూడా కలెక్టరుగారు యీ సందర్భంలో పల్లడించారు. (పి. టి. ఐ.)

కడప నియోజకవర్గ ఓటర్ల జాబితా

కడప, సెప్టెంబరు 28. మద్రాసు శాసనసభకు కడప నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాను నిన్న ప్రకటించినట్లు స్థానిక తహశీల్దారు, ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసరు పి. వెన్నకేశవుల నాయుడుగారు పత్రికా ప్రతినిధులకు తెలిపారు. (స్వ. మి.)

హిందూపురం

హిందూపురం నియోజకవర్గంఓటర్ల జాబితా హిందూపురం ఎలెక్టరల్ రిజిస్ట్రేషనుఆఫీసులో ప్రకటింపబడినది.

ఆయా నియోజకవర్గాలలో సోషలిస్టుపార్టీ తరుపున పోటీచేయడానికి, జిల్లా సోషలిస్టు పార్టీవారు దిగువ పేర్కొన్న వారిని కేంద్ర సోషలిస్టుపార్టీ ఎన్నికల సంఘానికి సూచించారు.

మద్రాసు ఎసెంబ్లీకి : పాయికరావుపేట-కాకా రాధాకృష్ణమూర్తి; విశాఖపట్నం - వి. ఎస్. మల్లిఖార్జునరావు; కృష్ణంగరపుకోట, చాగంటి వెంకటసోమయాజులు; అలమండ కె. వి. ఎస్. పద్మనాభరాజు; భీమునిపట్నం - వి. ఆదినారాయణ; విజయనగరం - విజయనగరం మహారాజావారు; విజయనగరం హరిజన సీటు;-గంట్లా సూర్యనారాయణ; పార్వతీపురం-బాబూ పరాంకుశం; పాలూరు-అలజంగి రామమూర్తి; బొబ్బిలి - కొల్లి పూర్ణినాయుడు; చీపురుపల్లి - ఓంటు లక్ష్మీనాయుడు; నరసన్నపేట-సీమ్మా జగన్నాథం; శ్రీకాకుళం-లోలుగు శ్రీరాములునాయుడుగార్లు.

పార్లమెంటు నియోజక వర్గాలు : విజయనగరం కె. ఎస్. తిలక్ (రాష్ట్ర సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి); శ్రీకాకుళం-శీకింరాజు పాంబళరావు పార్వతీపురం-పరుపుమూర్తి రామారావు, త్వరలోనే మరి నాలుగు, అయిదు పేర్లు ప్రకటింపబడగలవని తెలుస్తున్నది.

1951-52 లో మీ అదృష్టం

ప్రేమ, ఆరోగ్యం, వరిత, ఉద్యోగం, రక్షణ, దావాలు, కలహాలు వగైరాలకు సంబంధించిన మీ వన్నెండువేలల జ్యోతిష ఫలములు ఉచితంగా చెప్పబడును. వీటుచింతలకు ప్రతిక్రియలున్నవి. ఒక అదృష్టపు వుంగరమున్ను పంపబడును. ఏ పుష్పము యొక్క పేరైనను మీరు తాబు వ్రాయువేళ అయినను వ్రాసివంపితేచాలు.

MAHAMUNI JYOTISH ASHRAM
(A P M.) Putlighar, Amritsar.

కావలెను

రీన్‌ఫోర్సుడు కాంక్రీటు కట్టడపు పనికి కావటంచేసిన ఉక్కు తీగ ఫాబ్రిక్ అమ్ముటకు ఒక్కొక్క జిల్లాలోను డిస్ట్రిబ్యూటర్లు కావలెను. పలుకుబడి గల హోల్‌సేలర్, సిమెంటు డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ పిన్ కావలసిన ప్రదేశము తెలియబరచుచు, బ్యాంకు, ట్రేడ్ రెఫరెన్సులతో వెంటనే దిగువ అడ్రెసుకు వ్రాయగోరెదము. కాప్సు నం. 5/1764 C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు.

నోటీసు

చిత్తూరు డి. ము. కోర్టులో
O. S. 643/50

వాది : పేత వెంకడు.
ప్రతివాద్లు : కొండమ్మవగైరా.

ఈదావా బాలమ్మ, వెంకటేశం, తిమ్మడు, అప్పన్న, వెంకట్రాయుడు, కన్నిగాడు, గంగడు, మద్దంగుల యల్లుగాడు అనువారలను గొబ్బళ్ళకోటూరు గ్రామస్తులందరికీగాను రిప్రెజెంటేటీవులుగా దావా చేయబడింది. హియరింగు 18-10-51 లేదీ. ఆ తేదీనాడు ఎవరన్నా వచ్చి తెల్పుకోవలెను.

ఐ. శేషగిరిరావు,
21-9-51. క్లర్క్.

ప్రకటన

పేల్పూరు పంచాయతీ, పశ్చిమగోదావరి జిల్లా.

యీ దిగువ నంతకము చేసిన వారిచేగాని, లేక వారిచే నియమింపబడినవారిచేగాని, ఈ దిగువ పుదహరించినపనులు చేయుటకు, వస్తువులు సప్లయి చేయుటకు, ది 19-10-51 తేదీ సాయంత్రం 8-30 గం॥ వరకు విడివిడిగా సీలు వేసిన కవరులు తీసుకోబడును. యితర వివరములకు, పరతులకు సహకాలములో ఈ పంచాయతీకి రు. 1-0-0, ఒక రూపాయి చెల్లించి వ్రాసి తెలిసికోవచ్చును.

1. 1951-52 సం॥లో పంచాయతీ రోడ్డు పనులు నిర్వర్తించుటకు.
2. సాధారణ వీధి లైటింగుసామానులు సప్లయి చేయుటకు.

(సం) వి. శ్రీకృష్ణ,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.
పంచాయతీబోర్డు ఆఫీసు, పేల్పూరు, పశ్చి॥ గో॥ జిల్లా, ది. 1-10-51.

Ladysmith



మాడల్ నం. 427—10½" వాటర్‌ప్రూఫ్, ఆంటిమాగ్నటిక్, షాక్‌ప్రూఫ్, 17 జ్యాయల్సు, డైరెక్టు సెంటర్ సెకండ్, స్టెయిన్‌లెస్ ఉక్కు కేసు, బ్రేసులెట్‌తో రు. 165.

మాడల్ నం. 429—పైదానిమాదిరికాని 8½" సైజు రు. 172.

MERIDIAN WATCH CO.
269, HORNBY RD., FORT. BOMBAY.

పురుషులు ప్రేమించు సుగంధముక్తై

కాష్మీర్ బొకే పరిమళద్రవ్యములను వాడుడు

లావణ్యమునకు, శాశ్వతమైన అందమునకొరకూ కాష్మీర్ బొకే టాల్కం పౌడరును విరివిగా అద్దుకొనుడు. శరీరము మీద ఎక్కువగా యున్న తడిని పీల్చును. చెమటను, దురదను తొలగించును. దినమంతయు, మీతట్లదనమునూ సువాసనమా ఉల్లాసమునూ ఇచ్చును. వేడే ఒక కాష్మీర్ బొకెటాల్కం పౌడరు డబ్బాను యింటికి తీసుకొని పొండు!

కాష్మీర్ బొకే టాల్కమ్ పౌడరు

కార్డేట్ 1806 నుంచీ నాణ్యమునకు ప్రసిద్ధిగాంచినది.

త్వరలో ఆంధ్రదేశమంతటా

ఎనెస్‌కె వారి
పెళ్లి కూతురు
అద్భుత తెలుగు చిత్రం.....
N.S. కృష్ణన్... T.A. మధురం... లలిత... పద్మిని... బాలయ్య... దొరైరాజ్. నటించినది
డైరెక్షన్ N.S. కృష్ణన్
....చమ్రియా రిలీజ్....

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.